


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 124 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 4 నవంబర్ 2024 | వెల : 4/-


# సీఎం ట్రాప్‌లో బీఆర్ఎస్?

## అర్థం కానీ రేవంత్ వ్యూహం

ఇష్టాగోష్టి మాటలు. మీడియా ప్రతినిధులతో మాట్లాడితే ఆటోమేటిక్‌గా మీడియాలో వస్తాయి. ఓకేటీఆర్‌తోనే కేసీఆర్‌ను బయటకు రాకుండా చేస్తా. తర్వాత కేటీఆర్, హరీష్ పోటీలో కేటీఆర్ కనిపించకుండా పోతాడు. హరీష్ ను ఎలా డీల్ చేయాలో మాకు తెలుసు “... ఈ కామెంట్స్ అన్నీ సీఎం రేవంత్ రెడ్డివి. రేవంత్ రెడ్డి ఇలాంటి చిట్ చాట్‌లలో చాలా సార్లు సీరియస్ కామెంట్స్ చేశారు. అన్నీ రాజకీయపరమైనవే. వాటిపై బీఆర్ఎస్ నేతలు ఆవేశపడుతూం టారు. వివాదం అయినప్పుడు అసల రేవంత్ ఎక్కడ ఆ మాటలు అన్నారని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తే బీఆర్ఎస్ వద్ద సమాధానం ఉండదు.

3





## ప్రభుత్వాల తలరాత మార్చేది వారే..

- మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు
- ప్రభుత్వ ఉద్యోగులు ఆశించినట్లే ప్రజా పాలనలో వారి సమస్యలు క్షేత్ర స్థాయిలో ఉద్యోగులకు తెలుస్తున్నాయి
- ప్రభుత్వాలు ఉంటాయి, పోతాయి కానీ ఉద్యోగులు 30 ఏళ్ల వరకు విధుల్లో ఉంటారు
- రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉద్యోగులే కీలక పాత్ర

ఖమ్మం

ప్రభుత్వాల తలరాత మార్చే శక్తి ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలకు మాత్రమే ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఖమ్మంలో ఇవాళ(ఆదివారం) సకల ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో వన సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఆశించినట్లే ప్రజా పాలనలో వారి సమస్యలు క్షేత్ర స్థాయిలో ఉద్యోగులకు తెలుస్తున్నాయని - మిగతా3లో



## భారత్ అద్భుతమైన పురోగతిని సాధించింది

- టీబీ వ్యాధిపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన
- టీబీ రహిత భారతదేశాన్ని ఆవిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటాం
- అంకితభావం, వినూత్న పద్ధతుల్లో కృషి ఫలితంగానే సాధ్యమైందని వ్యాఖ్య
- ఉమ్మడి స్ఫూర్తితో టీబీపై పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడి

2

# అతి త్వరలో కొత్త విద్యుత్ పాలసీ

- త్వరలోనే న్యూ ఎనర్జీ పాలసీని తీసుకొస్తాం
- విద్యుత్తుకు ఇబ్బంది రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం
- యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను పూర్తి చేసి 4వేల మెగావాట్ల విద్యుత్తును గ్రిడ్డుకు అనుసంధానం చేస్తాం
- రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని 2028-29 నాటికి 22,288 మెగావాట్లు అవకాశం ఉంటుంది
- 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం
- ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఒక్క కిలోమీటర్ కూడా పనులు చేయలేదు
- 20 నెలల్లో మా ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం.
- మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్‌లతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపన
- భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు



యాదాద్రి


కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్రంలో అతి త్వరలో తీసుకువస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం) పవర్ ప్లాంట్ రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిబంధనలను అనుసరించి గ్రీన్ ఎనర్జీని అందించేందుకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, పవన విద్యుత్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం గడ్డిపల్లిలో - మిగతా3లో



## కబ్జా చేసిన వారిని వదిలిపెట్టం..

- మంత్రి పొంగులేటి మాస్ వార్నింగ్
- దశాబ్దాల కాలంగా సమస్యల్లో ఉన్న మామునూర్ ఎయిర్ పోర్ట్‌కు అవాంతరాలు తొలగిపోయాయి
- కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తే ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తుంది
- భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

3



## అధికారమిస్తే చొరబాట్లకు చెల్లు చీటీ, యూసీసీ అమలు

- బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకుంటే చొరబాటుదార్లను తరమివేస్తాం
- బంగ్లాదేశీయుల వలసలతో రాష్ట్రంలో ఆదివాసీల జనాభా గణనీయంగా తగ్గిపోయింది
- జార్ఖాండ్ నుంచి చొరబాటుదారులను వెనక్కి పంపించేస్తాం”
- గిరిజన సంక్షేమానికి కట్టుదిట్టమైన చట్టాలు చేస్తాం
- ఎన్నికల ర్యాలీలో కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా

2

## రైతులను రోడ్డున పడేసిన రేవంత్ సర్కార్

- రూ. 1.50లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తారట..
- రైతులకు మాత్రం సున్నం పెడతాడట.. రేవంత్ సర్కారుపై హరీశ్‌రావు ఫైర్
- రైతు బంధు, వడ్లకు బోనస్ ఎందుకు ఇవ్వడం లేదు
- కల్లాల వద్ద వడ్ల కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు



హైదరాబాద్

లక్షా50వేలకోట్లు పెట్టి మూసీ సుందరీకరణ చేస్తారట.. కానీ, రైతులకు మాత్రం సున్నం పెడతాడట అంటూ రేవంత్ సర్కారుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో మాజీ మంత్రి హరీశ్‌రావు పర్యటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులను ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నెల రోజులుగా వడ్లు తెచ్చినా కోనేటోళ్లు లేరని.. పట్టించుకునే నాథుడు లేడు అని రైతులు తమ గోడును వెల్లబోసుకున్నారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ ప్రభుత్వంలో వడ్లుకొనే దిక్కులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం వడ్లు - మిగతా3లో

## రైతుల పట్ల నిర్లక్ష్యంగా మహాయుతి సర్కార్

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ ఫైర్
- ‘మహాయుతి’ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాగ్ధానాలను నిలబెట్టుకోవడంలో విఫలమైంది
- ద్రోహంతో కొలువు దీరిన మహాయుతి ప్రభుత్వ వైఫల్యాలను మహారాష్ట్ర ప్రజలు క్షమించరు
- గత వేసవికల్లా ఐదేండ్లు పూర్తయినా ఫడ్నవీస్ తన హామీ నిలుపుకోలేకపోయారు
- ప్రజల తాగునీటి సమస్యకు పరిష్కారం చూపలేకపోయారు



# అమెరికా ఎన్నికలు.. కీ రోల్‌లో నేటివ్ ఇండియన్స్

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్ష ఎన్నికలకు మరో 3 రోజులే గడువు ఉంది. నవంబర్‌లోకి ఎంటర్ అయ్యాం. దీంతో అగ్రరాజ్యం ఓటర్లు ఎన్నికల మూడ్‌లోకి వెళ్లారు. ఎవరికి ఓటేయాలో డిసైడ్ అవుతున్నారు. తమ అధినేత ఎవరు కావాలో నిర్ణయం తీసుకుంటున్నారు. అమెరికా ఓటర్లు తమ అధినేతను నిర్ణయం తీసుకునే పనిలో నిమగ్నం అయ్యారు. నవంబర్ 5న నిర్వహించే పోలింగ్‌లో తమ తీర్పును వెల్లడించేందుకు సిద్ధమవుతున్నారు. ఇకప్రపంచ దేశాలు కూడా అగ్రరాజ్యాధినేత ఎవవుతారు.. తమకు ఎవరు అయితే లాభం.. ఎవరు అయితే నష్టం అని లెక్కలు వేసుకుంటున్నాయి. యావత్ ప్రపంచ మంతా ఇప్పుడు అమెరికా వైపే చూస్తోంది. ఇందుకు కారణం లేకపోలేదు. ప్రపంచంలో ఉన్న మెజారిటీ దేశాలు అమెరికాపై ఆధారపడినవే. అందుకే అమెరికాకు జలుబు చేస్తే.. ప్రపంచానికి జ్వరం వస్తుందని చాలా మంది చెబుతుంటారు. ఈ ప్రభావం నుంచి బయటపడాలని ప్రయత్నాలు చేస్తున్నా.. బయటపడలేకపోతున్నాయి. అందుకే అధ్యక్ష ఎన్నిల ఫలితాల కోసం ఉత్కంఠగా ఎ దురు చూస్తున్నాయి. ఇక భారతీయులు ఈసారి అమెరికా ఎన్నికల్లో ఎక్కువగా ఇన్‌వాల్వ్ అవుతున్నారు. ఎందుకంటే.. భారతీయుల భవితవ్యం నూతన అధినేతపైనే ఆధారపడి ఉంటుంది. ఎన్నికల్లో భారతీయుల ఓట్లు కీలకం కానున్నాయి. అందుకే తమ భవితవ్యాన్ని నిర్ణయించుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. భారత వ్యతిరేకి ఎగిలిస్తే భారతీయుల అమెరికా కల చెదురుతుంది. అనుకూలమైన నేత గెలిస్తే అవకాశాలు పెరుగతాయి. ఎన్నికల రేసులో ఉన్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తునర్న వ్యూహాలు పూర్తిగా భారతీయ రాజకీయాలను తలపిస్తున్నాయి. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ఈసారి ఎన్నికల్లో ఎక్కువగా భారత ప్రధాని నరేంద్ర మోదీని ఫాలో అవుతున్నారు. ఇటీవల ట్రంప్ పూర్తి గార్బేజ్ కలెక్షన్స్ చేసేవారి యూనిఫాంలో ప్రచారం చేశారు. కమలా హారిస్‌కు ఓటు వేస్తే చెత్త తప్పు ఏమీ ఉండదని ఇలా ప్రచారం చేశారు. దీనిని చూస్తే.. చాలా మందికి మోదీ గుర్తుకువచ్చారు. భారత్‌లో మోదీ కాంగ్రెస్‌ను ఇలాగే కార్నర్ చేశారు. మొదట చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. చాయ్ అమ్ముకునేవారితో మాట్లాడారు. తర్వాత పారిశుధ్య కార్మికుల పాదాలు కడిగారు. సత్కారాలుచేశారు. ఇలా అనేక స్ట్రాటీజీలు




మోదీకి కలిసి వచ్చాయి. ఇప్పుడు ట్రంప్ కూడా ఇదే ఫాలో అవుతున్నారు. ఇక అమెరికా ఎన్నికల్లోనూ ట్రంప్ ఓటుకు నోటును పరిచయం చేస్తున్నారు. ఓటుకు నోటు అనేది దశాబ్దకాలంగా భారత్‌లో బాగా పెరిగింది. ఓటర్లు నేరుగా ఓటేస్తే ఎంత ఇస్తావని అడుగుతున్నారు. తమకు డబ్బులు ఇవ్వలేదని ఆందోళనలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా తెలంగాణలో ఈ సంస్కృతి బాగా పెరిగింది. ఎన్నిక ఏదైనా డబ్బులే నడిపిస్తున్నాయి. ఇప్పుడు అమెరికాలో కూడా ఓటుకు నోటు సంస్కృతి వస్తోంది. ట్రంప్‌కు మద్దతు ఇస్తున్న ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నారు. నేరుగా డబ్బులు ఇవ్వకుండా ఓటు వేసేలా మోటివేట్ చేసేందుకు ఓ పిటిషన్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రోజుకు ఒకరు చొప్పున మిలియన్ డాలర్లు ఆఫర్ చేశారు. ఇస్తున్నారు కూడా. ఇది రాజ్యాంగ విరుద్ధమని అమెరిక ప్రభుత్వం విచారణ చేపట్టింది. మస్క్ ఓటుకు నోటు మాత్రమే కాదు.. ట్విట్టర్‌ను ఉపయోగించి ప్రజలను ప్రభావితం చేస్తున్నారు. ఇండియా తరహాలో ఓటరు జాబితాలో తేడాలు.. బ్యాలెట్ బాక్సులు అంటూ ఆరోపణలు చేస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భారతీయ మూలాలున్న ఓటర్లు తక్కువేం కాదు. మొత్తం ఓటర్లలో 6 శాతం భారతీయ అమెరికన్ ఓటర్లు ఉన్నారు. అందుకే ప్రచారంలో అభ్యర్థులు భారతీయులను విస్మరించలేని పరిస్థితి. ప్రధానంగా స్వింగ్ స్టేట్స్‌లో భారతీయుల ప్రభావం ఎక్కువ. ఇక్కడ గెలిచిన నేతలే అమెరికా అధ్యక్షలు అవుతారన్న సెంటిమెంట్ ఉంది. దీంతో భారతీయులకు అభ్యర్థులు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇక పోటీలో ఉన్న కమలా హారిస్ భారతీయ మూలాలు ఉన్న నేత. ట్రంప్ భారత్‌తో బలమైన బంధం కోరుకుంటున్న నేత. ఈ నేపథ్యంలో భారతీయులు ఎటు మొగ్గుచూపుతారన్నది కీలకంగా మారనుంది. భారతీయ మూలాలు ఉన్న నేత అధ్యక్షరాలు కావాలని చాలా మంది భారతీయులు కోరుకుంటున్నారు. ఇక కొందరు ట్రంప్‌వైపు మొగ్గు చూపుతున్నారు. గతంలో అమెరికా హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్స్‌కు ఎన్నికైన తొలి భారత సంతతి మహిళగా ప్రమిలా జయపాల్ కేరళ నుంచి వెళ్లారు. 2016లో హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్స్‌కు ఎన్నికలయ్యారు. అమెరికా సెనెటర్‌గా ఎన్నికైన తొలి భారత సంతతి అమెరికన్‌గా కమలా హారిస్ రికార్డుకు ఎక్కారు. అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే.. ఆమె భారత సంతతి తొలి అధ్యక్షరాలు, అమెరికాకు తొలి మహిళా అధ్యక్షురాలిగా చరిత్రకెక్కుతారు. ఇక అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలిస్తే భారతీయులకు ఏంటి అన్న లెక్కలు వేస్తున్నారు. ట్రంప్ మొదటిసారి అధ్యక్ష పదవికి పోటీ చేసినప్పుడు అమెరికా భావజాలం విస్తృతం చేశారు. ఆయనది బీజేపీ తరహా రాజకీయం. మెజారిటీ ప్రజలను మైనారిటీలపైకి రెచ్చగొట్టి విజయం సాధించారు. ఇప్పుడు కూడా అదే తరహా ప్రచారం చేస్తున్నారు. అమెరికా ఫస్ట్.. అదర్స్ నెక్ట్స్ అన్నట్లు ప్రచారం చేస్తున్నారు. ఇక కమలా ప్రచారం హుందాగా ఉంది. భారతీయ వాసనలు ఉండడంతో సగటు అమెరికన్ కోరుకునే హుందాతనం ఆమెలో కనిపిస్తోంది. అగ్రరాజ్య గౌరవం నిలబెట్టాలన్న తీరు ఆమెలో కనిపిస్తోంది. ఇదిలా ఉంటే.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓట్లు ఎక్కువ వచ్చినా ఓడిపోయే అవకాశం ఉంటుంది. జార్జిబుష్ జూనియర్ మొదటిసారి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడు ఆయన కంటె డెమొక్రటిక్ పార్టీ అబ్యర్థికి ఎక్కువ ఓట్లు వచ్చాయి. కానీ జార్జిబుష్ జూనియర్ గెలిచాడు. ఎందుకంటే.. అమెరికా ఎన్నికల ప్రక్రియ భిన్నంగా ఉంటుంది. 50 రాష్ట్రాల్లో ఆధిక్యత సాధించడమే కీలకం. ఎక్కువ రాష్ట్రాల్లో మెజారిటీ సాధించడం కీలకం. మొదటి నుంచిర రిపబ్లికన్లు, డెమొక్రాట్ల మధ్య రాష్ట్రాల వారీగా పోరు సాగుతోంది. కొన్ని రాష్ట్రాలు డెమొక్రాట్లకు, కొన్ని రాష్ట్రాలు రిపబ్లికన్లకు మద్దతు ఇస్తున్నాయి. స్వింగ్ స్టేట్స్ మాత్రం ఎటూ తేల్చడం లేదు. అందుకే ప్రతీ ఎన్నికల్లో ఏడు రాష్ట్రాలు కీలకం అవుతున్నారు

# మహారాష్ట్రలో గులాబీ గుడ్ బై

**ముంబై :** రాజకీయాల్లో ఎవరైనా, ఎన్నైనా కలలు కనొచ్చు. కానీ అవన్నీ నిజమవుతాయా? అంటే కానే కాదన్నది కేసీఆర్ చేసిన ఓ విఫల ప్రయోగం చూస్తే అర్థమవుతుంది. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. 2014లో తెలంగాణ వచ్చింది. రెండుసార్లు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు కూడా చేసింది. అయితే రెండోసారి గెలవగానే కేసీఆర్ చాలా ఊహించుకున్నారు. దేశ రాజకీయాలను మార్చేస్తాననుకున్నారు. ఎన్డీఏ, ఇండియా కూటములు కాదు.. ఫెడరల్ ఫ్రంట్ రావాలన్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్నారు. మహారాష్ట్ర, ఏపీలో పోటీకి సై అన్నారు. మధ్యప్రదేశ్, ఒడిశాలోనూ పార్టీ విస్తరించాలనుకున్నారు. నేతల్ని చేర్చుకున్నారు. ఒక్కటేమిటి ఎన్నెన్నో ఊహించుకున్నారు. ఎంతో అనుకున్నారు. ఇవన్నీ జరగాలంటే పార్టీ పేరు మార్చాలనుకున్నారు. 2022 అక్టోబర్ 5న తెలంగాణ రాష్ట్రసమితిగా ఉన్న పార్టీ పేరును భారత రాష్ట్ర సమితి గా మార్చేశారు. భారత రాష్ట్ర సమితిగా పేరు మార్పు కేసీఆర్ కు అస్సలు అచ్చి రాలేదు. ఎందుకంటే తెలంగాణతో పేగు బంధం తెంపేసుకున్నారని తెలంగాణ ప్రజలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడించారు. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో అయితే గుండు సున్నా సీట్లు కట్టబెట్టారు. లెక్కలన్నీ మారిపోయాయి. రాజకీయ చాణక్యం అంటే కేసీఆర్ దే అన్న ప్రచారం గులాబీ దళంలో ఉండేది. కానీ పరిస్థితులు అన్నీ ఒకేలా ఉండవు కదా.. కథ మొత్తం మారిపోయి సొంత రాష్ట్రంలోనే పార్టీ అడ్రస్ గల్లంతు అయ్యే పరిస్థితి వచ్చింది.




గెలిచిన 39 మంది ఎమ్మెల్యేల్లో 10 మంది ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరిపోయారు. సో ఇప్పుడు కేసీఆర్ టాపిక్ ఎందుకంటే ? తాను ఎంతగానో ఊహించుకున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం కూడా ముగిసింది. అక్కడ షెడ్యూల్ వెలువడ్డా అసలు ఉలుకూ పలుకూ లేకుండా పోయింది. ఎందుకంటే మహారాష్ట్రపై గతంలో చాలా ఆశలు పెట్టుకున్నారు. కానీ అసలైన టైంలో చేతులెత్తేశారు. బ్యాడ్ టైంలో ప్రయోగాలు ఎందుకని సైలెంట్ గా ఉన్నారా లేక, మరేమైనా జరిగిందా అన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. మరత్వాడ, విదర్భ ప్రాంతాలు తెలంగాణతో సరిహద్దుగా ఉన్నాయి. సో ఎలాగైనా తమ ఎఫెక్ట్ చూపొచ్చు అనుకున్నారు. సరిహద్దులోని మహారాష్ట్ర గ్రామాలను టార్గెట్ చేశారు. సభలు సమావేశాలు నిర్వహించారు. సరిహద్దు సెగ్మెంట్ల ఎమ్మెల్యేలను నాడు ఇంఛార్జ్ లుగా కూడా పెట్టారు. తెలంగాణలో అమలైన రైతుబంధు, రైతుబీమాతో అక్కడి రైతులు ఆకర్షితులైనట్లు, తమ ఊళ్లను తెలంగాణలో కలపాలని డిమాండ్లు కూడా చేసినట్లు అప్పట్లో ప్రచారాలు చేసుకున్నారు. అయితే మహారాష్ట్రలో ఎంట్రీ కోసం గతంలో చాలా పెద్ద కథే నడిచింది. మరత్వాడా, విదర్భ ప్రాంతాల్లో సమావేశాలను నిర్వహించారు గులాబీ బాస్. మహారాష్ట్రలో బీఆర్ఎస్ ను ఆదరిస్తే.. తెలంగాణలో అమలవుతున్న పథకాలను మహారాష్ట్ర రైతులకూ వర్తింపజేస్తామన్నారు. జాతీయ స్థాయిలో సత్తాచాటాలని మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, బిహార్ లో కేసీఆర్ పర్యటించి అక్కడ కూడా పార్టీ శాఖలను ఏర్పాటు చేశారు. అయితే అన్నిటికంటే ఆయన మహారాష్ట్రపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. నాగపూర్, సోలాపూర్, నాందేడ్ ప్రాంతాలలో పార్టీ కార్యాలయాలు కూడా ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో ఎన్సీపీ, కాంగ్రెస్, శివసేనల నుంచి నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కేసీఆర్ తెలంగాణలో అధికారంలో ఉన్నప్పుడు వందలాది కార్ల కాన్వాయ్ తో సోలాపూర్ జిల్లాలోని పండరీపూర్ విఠలేశ్వర్ మందిరాన్ని దర్శించుకున్నారు. అలాగే ఉస్మానా బాద్ జిల్లాలోని తుల్జా భవానీ టెంపుల్ దర్శించుకున్నారు. తీర్థయాత్రలు చేశారు. బహిరంగ సభలు నిర్వహించుకు న్నారు. మహారాష్ట్ర రైతుల పరిస్థితి ఇలా ఎందుకుందని ప్రశ్నించారు. తాము వస్తే కథ మారుస్తామన్నారు. కానీ అసలు టైం వచ్చే సరికి అడ్రస్ లేకుండా పోయారు. ఒకదశలో మహారాష్ట్ర నేతలు ఫోన్లు చేసినా లిఫ్ట్ చేయలేదు. దీంతో వారంతా తమదారి తాము చూసుకున్నారు.

## భారత్ అద్భుతమైన పురోగతిని సాధించింది

టీబీ (క్షయ) నివారణ విషయంలో అద్భుతమైన పురోగతి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. టీబీ రహిత భారతదేశాన్ని ఆవిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని ఆయన వెల్లడించారు. అంకితభావం, వినూత్న రీతిలో ప్రయత్నాల ఫలితంగానే దేశంలో టీబీ తగ్గుదలకు కారణమని అన్నారు. ఇకపై కూడా 'ఉమ్మడి స్ఫూర్తి'తో టీబీ రహిత భారత్ కోసం పోరాడతామని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మోదీ స్పందించారు. టీబీ నివారణలో భారత్ సాధించిన అద్భుతమైన పురోగతిని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందంటూ కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టుపై ప్రధాని మోదీ ఈ మేరకు స్పందించారు. కాగా దేశంలో 2015 నుంచి 2023 మధ్య కాలంలో టీబీ వ్యాప్తి రేటు 17.7 శాతం మేర తగ్గిందని జేపీ నడ్డా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా టీబీ తగ్గుదల రేటు 8.3 శాతం ఉండగా భారత్‌లో రెట్టింపు ఫలితం ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో తమ ప్రభుత్వం 'ని-క్షయ్ పోషణ్ యోజన' వంటి కీలకమైన కార్యక్రమాలను చేపడుతోందని, తద్వారా జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని విస్తరించిందని నడ్డా ప్రస్తావించారు.

## ఏం చేసైనా అధికారంలోకి రావడమే మోదీ లక్ష్యం

**వయనాడు:** మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వంపై వయనాడ్ లోక్‌సభ ఉపఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ వాద్రా విమర్శలు గుప్పించారు. ప్రజాక్షేమం కోసం కాకుండా వాణిజ్యవేత్తల ప్రయోజనాల కోసమే బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజలను విడగొట్టడం, విద్వేష వ్యాప్తి, ప్రజాస్వామిక సంస్థలను నీరుగార్చడం ద్వారా అధికారంలో కొనసాగడమే మోదీ సర్కార్ లక్ష్యమని వయనాడ్‌లో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రియాంక అన్నారు. "మోదీ వాణిజ్య మిత్రుల కోసమే ఆయన ప్రభుత్వం పనిచేస్తుంది. ప్రజలకు మంచి భవిష్యత్తు ఇచ్చే ఆలోచన లేదు. కొత్త ఉద్యోగాల ఇవ్వదు, మెరుగైన విద్యా, ఆరోగ్య సౌకర్యాలు, ప్రోగ్రామ్‌ల పట్టింపు అసలే లేదు. ఏం చేసైనా అధికారంలో ఉండాలన్నదే వారి లక్ష్యం. మిమ్మల్ని విడగొడుతుంది, విద్వేష వ్యాప్తి చేస్తుంది. ప్రజాస్వామిక వ్యవస్థలను అణగదొక్కి మీ హక్కులను ఊడలాక్కుంటుంది" అని ప్రజలను ప్రియాంక అప్రమత్తం చేశారు. రాహుల్ గాంధీకి మద్దతుగా నిలిచిన వయనాడ్ ప్రజలకు ప్రియాంక కృతజ్ఞతలు తెలిపారు. రాహుల్ గాంధీని విమర్శించడమే పనిగా బీజేపీ పెట్టుకోవడంతో ఆయన ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని అన్నారు. ఆయన ప్రతిష్టను దిగజార్చేందుకు పెద్ద ఎత్తున ప్రచారం జరిగిందని, అయితే సత్యం కోసం




పోరాడుతున్న రాహుల్‌కు ఇక్కడి ప్రజలు అండగా నిలిచారని, ఆయన పోరాటానికి దన్నుగా ఉన్నారని ప్రశంసించారు. గత ఎన్నికల్లో వయనాడ్ లోక్‌సభ నుంచి గెలిచిన రాహుల్ గాంధీ ఆ సీటుకు రాజనామా చేయడంతో ఉపఎన్నిక అనివార్యమైంది. దీంతో ఆ సీటు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగారు. ప్రియాంకపై నవ్య హరిదాస్‌ను బీజేపీ ఎన్నికల బరిలోకి దింపింది. నవంబర్ 13న వయనాడ్ ఉపఎన్నికకు పోలింగ్ జరుగనుంది.

## యూపీ సీఎం యోగికి బెదిరింపు కాల్.. పురోగతి సాధించిన ముంబై పోలీసులు.. మహిళా టెక్కీ అరెస్ట్



ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్య నాథ్ ను చంపేస్తామని బెదిరించిన కేసులో ముంబై పోలీసులు పురోగతి సాధించారు. ముంబై నగరానికి సమీపంలోని థానే నగరంలో నివసిస్తున్న ఫాతిమా ఖాన్ (24)ను అరెస్ట్ చేశారు. పది రోజుల్లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయకుంటే 'బాబా సిద్ధిఖీ' మాదిరిగా చంపేస్తామని బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. పోలీసులు ఫాతిమా ఖాన్ ను అరెస్ట్ చేసిన విచారించిన తర్వాత తన ఫోన్ నంబర్ నుంచే బెదిరింపు ఫోన్ కాల్ వచ్చిందని ఆమె అంగీకరించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బీఎస్సీ డిగ్రీ పూర్తి చేసిన ఫాతిమా ఖాన్ మానసిక ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతుందని పోలీసు వర్గాలు తెలిపాయి. ఆమె థానెలో తన కుటుంబంతో కలిసి జీవిస్తుందని, ఆమె తండ్రి టింబర్ బిజినెస్ చేస్తారని పోలీసు వర్గాల కథనం. శనివారం సాయంత్రం ముంబై ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్ రూంకు యోగి ఆదిత్యనాథ్‌కు బెదిరింపు కాల్ వచ్చింది. గుర్తు తెలియని ఫోన్ నంబర్ నుంచి ఈ బెదిరింపు కాల్ వచ్చింది. ఇటీవల కొన్ని వారాలుగా ముంబై పోలీసులకు వివిధ వ్యక్తులను చంపేస్తామని బెదిరింపు కాల్స్ వెల్లువెత్తుతున్నాయి. వీటిలో అత్యధికం సల్మాన్ ఖాన్‌ను లక్ష్యంగా చేసుకుని వచ్చిన బెదిరింపు కాల్స్ ఎక్కువగా ఉన్నాయి. ఇటీవల బాబా సిద్ధిఖీ అనే ఎన్సీపీ నేతను గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా కాల్చి చంపింది.

## అధికారమిస్తే చొరబాట్లకు చెల్లు చీటీ, యూసీసీ అమలు



రాంచీ: జార్ఖండ్ నిరంతరం చొరబాట్ల ముప్పును ఎదుర్కొంటోందని, బంగ్లాదేశ్ నుంచి చొరబాటుదారులు రాష్ట్రంలోకి ప్రవేశించడం వల్ల రాష్ట్రంలోని ఆదివాసీలకు పెనుముప్పు పొంచి ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకుంటే చొరబాటుదార్లను తరమివేస్తామని భరోసా ఇచ్చారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఘట్‌శిలాలో ఆదివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్‌షా మాట్లాడుతూ, బంగ్లాదేశీయుల వలసలతో రాష్ట్రంలో ఆదివాసీల జనాభా గణనీయంగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడంలో హేమంత్ సోరెన్ ప్రభుత్వం చేతులెత్తేసిందని అన్నారు. "బంగ్లా చొరబాట్లతో జార్ఖండ్‌లో ఆదివాసీల సంఖ్య తగ్గిపోయింది. చొరబాట్లను హేమంత్ సర్కార్ ఆపగలదా? ఆపలేమంటూ ఆయన ప్రభుత్వం హైకోర్టుకు చెప్పింది. దీనిని వ్యతిరేకించిన చంపయి సోరెన్ ఆ పార్టీని (జేఎంఎం) విడనాడారు. అదే మీరు బీజేపీని ఎన్నుకుంటే జారా?ండ్ నుంచి చొరబాటుదారులను వెనక్కి పంపించేస్తాం" అని అమిత్‌షా చెప్పారు.

### భూములను అన్యాక్రాంతం కానీయం

గిరిజన సంక్షేమానికి కట్టుదిట్టమైన చట్టాలు చేస్తామని అమిత్‌షా సభాముఖంగా హామీ ఇచ్చారు. గిరిజనుల భూములను చొరబాటుదారుల పేర్లతో రిజిస్టర్ కావడానికి అనుమతించే ప్రసక్తే లేదన్నారు. ఆ దిశగా చట్టం తెస్తామని చెప్పారు. చొరబాటుదారులు మన ఆడకూతుళ్లను పెళ్లాడి అందుకు ప్రతిగా వారి భూములను సొంతం చేసుకుంటున్నారని చెప్పారు. తాము తెచ్చే చట్టం వల్ల చొరబాటుదారులకు అలాంటి వెసులుబాటు ఏదీ ఉండదన్నారు. అప్పటికే సొంతం చేసుకున్న భూములను కూడా తిరిగిచ్చేయాల్సి ఉంటుందని చెప్పారు.

### ఉమ్మడి పౌరస్మృతి తెస్తాం కానీ..

జార్ఖండ్‌లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) అమలు చేస్తామని కూడా అమిత్‌షా హామీ ఇచ్చారు. యూసీసీతో గిరిజన సంస్కృతికి తెరపడుతుందంటూ వాళ్లు (జేఎంఎం-కాంగ్రెస్) తప్పుడు ప్రచారం సాగిస్తున్నారని అన్నారు. యూసీసీని జారా?ండ్‌లో తాము అమలు చేస్తామని, అయితే ఆపరిధిలోకి గిరిజనులకు తీసుకురామని అమిత్‌షా భరోసా ఇచ్చారు. గిరిజనులు, వారి చట్టాలను మోదీ ప్రభుత్వం గౌరవిస్తుందని వాగ్దానం చేశారు.

## రైతుల పట్ల నిర్లక్ష్యంగా మహాయుతి సర్కార్



మహారాష్ట్రలోని అధికార కూటమి 'మహాయుతి' ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేష్ పేర్కొన్నారు. ద్రోహంతో కొలువు దీరిన మహాయుతి ప్రభుత్వ వైఫల్యాలను మహారాష్ట్ర ప్రజలు క్షమించరని వ్యాఖ్యానించారు. బీజేపీ, శివసేన (ఏక్ నాథ్ షిండే), ఎన్సీపీ (అజిత్ పవార్) సారథ్యంలోని మహాయుతి సర్కార్ హయాంలో రైతులు అత్యంత నిర్లక్ష్యానికి గురయ్యారని ఆరోపించారు. 2019లో అప్పటి సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ రూ.20 వేల కోట్ల నుంచి రూ.25 వేల కోట్ల ప్యాకేజీతో ప్రతి పల్లెకు పైపులైన్ ద్వారా తాగునీరు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారని జైరాం రమేశ్ గుర్తు చేశారు. గత వేసవికల్లా ఐదేండ్లు పూర్తయినా ఫడ్నవీస్ తన హామీ నిలుపుకోలేకపోయారని, ప్రజల తాగునీటి సమస్యకు పరిష్కారం చూపలేకపోయారని చెప్పారు. మరత్వాడాలో ప్రతి గ్రామానికి తాగునీటి పంపిణీకి వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు చేయలేదని జైరాం రమేశ్ ఆరోపించారు. 600 పై చిలుకు గ్రామాలు, 178 చిన్న గ్రామాలు నీటి కొరత ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జల యుక్త్ శివిర్ అని హామీలు ఇచ్చిన మహాయుతి సర్కార్ దాన్ని జల్ ముక్త్ శివిర్ గా మార్చేశారన్నారు.

## సినీ నటుడు, కేంద్ర మంత్రి సురేశ్ గోపీపై కేసు.. రూల్స్ బ్రేక్ చేశారని ఆరోపణలు



కేంద్ర సహాయ మంత్రి, ప్రముఖ సినీ నటుడు సురేశ్ గోపీపై కేసు నమోదైంది. ట్రాఫిక్ ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతో పాటు అబులెన్స్‌ని దుర్వినియోగం చేశారన్న అభియోగాలపై కేరళ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 20న త్రిస్సూర్‌పురంలోని స్వరాజ్ మైదానానికి ఆయన అంబులెన్స్‌లో చేరుకున్నారు. వన్ వే రోడ్డులో ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే, అత్యవసర పరిస్థితుల్లో రోగులను తరలించేందుకు వినియోగించే అంబులెన్స్‌లో ప్రయాణించడం వివాదాస్పదంగా మారింది. అయితే, ఆ సమయంలో ఆయన అనారోగ్య సమస్యలతోనే అంబులెన్స్‌లో వచ్చినట్లుగా వివరణ ఇచ్చారు. కాలు నొప్పి ఉందని.. దాంతో జనాల్లో నడవలేనంటే రాజకీయ ప్రయోజనాలు లేని కొందరు యువజనులు తనకు అంబులెన్స్‌లో సమకూర్చారని చెప్పారు. కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన నేత ఫిర్యాదు మేరకు సురేశ్ గోపీపై కేసు నమోదైంది. బీఎన్ఎస్ 279, 34 సెక్షన్లు, మోటారు వాహనాల చట్టం కింద 179, 184, 188, 192 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సురేశ్ గోపీ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. మలయాళ చిత్ర పరిశ్రమలో స్టార్ హీరో. ఆయన రాజకీయ రంగ ప్రవేశం చేసి బీజేపీ తరపున పోటీ చేసి లోక్‌సభకు ఎన్నికైన నేత తొలినేత ఆయనే. ప్రస్తుతం ఆయన మోదీ ప్రభుత్వంలో పెట్రోలియం శాఖ సహాయమంత్రిగా పని చేస్తున్నారు.

# అతి త్వరలో కొత్త విద్యుత్ పాలసీ

-మొదటిపేజీ తరువాయి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ముందు చెప్పినట్లే 2025మే నాటికి వైటీపీఎస్‌లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభిస్తామని తెలిపారు.

విద్యుత్తుకు ఇబ్బంది రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాతావరణం కలుషితం కాకుండా 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో న్యూఎనర్జీ పాలసీని త్వరలోనే తీసుకువస్తామని స్పష్టం చేశారు. న్యూ ఎనర్జీ పాలసీని తీసుకురావడంలో మేధావులు విద్యుత్తు నిష్ణాతులతో చర్చించి వారి అభిప్రా యాలు తీసుకొని శాసనసభలో చర్చించి అందరి అభిప్రాయంతో న్యూ ఎనర్జీ పాలసీ తీసుకువస్తామన్నారు.

4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని గ్రిడ్డుకు అనుసంధానం చేస్తామని అన్నారు. తెలంగాణవ్యాప్తంగా గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని చెప్పారు. అధికారిక అంచనాల ప్రకారం 2028-29 నాటికి 24,488 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవసరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

2034-38 నాటికి 35,800 మెగావాట్ల విద్యుత్ రాష్ట్రానికి అవసరం ఉంటుందని అన్నారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు 20000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ పాలసీ కోసం విద్యుత్ రంగంలో అపార అనుభవం ఉన్న నిష్ణాతులను, అనుభవజ్ఞుల సలహాలతో ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. శాసనసభలో చర్చలు జరిపి అందరి సహకారంతో ముందుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. త్వరలో రాష్ట్రంలోకి బహుళ జాతి సంస్థలు పెద్ద ఎత్తున తరలి రాబోతున్నాయని తెలిపారు.వాటికి అనుగుణంగా విద్యుత్ అందించేందుకు ముందస్తు ప్రణాళికతో ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం..

"పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు సంక్షేమ విద్యార్థుల మెస్



చార్జీలకు ఒక్క రూపాయి పెంచలేదు. బడుగు బలహీన వర్గాల కోసమే తెలంగాణ తెచ్చుకున్నాం. పదేళ్లు కేసీఆర్ ప్రభుత్వం ఎస్ఎల్బీసీ సొరంగంలో ఒక్క కిలోమీటర్ కూడా పనులు చేయలేదు.. 20 నెలల్లో మా ప్రభుత్వంలో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం. భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపడుతున్నాం. మన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌లో వసతులు కల్పిస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం గత ఏడాది రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ. 70 కోట్లు కేటాయించింది.. కానీ మా ప్రభుత్వం ఒకే ఏడాది రూ.5 వేల కోట్లు కేటాయించి నిరుపేద పిల్లలపై మాకున్న చిత్తశుద్ధిని చాటాం. అద్భుతమైన తెలంగాణను ఆవిష్కరించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రిమండలి రోజుకు 18 గంటల పాటు పనిచేస్తున్నాం. ఈ రాష్ట్ర సంపద ప్రజలకు ఉపయోగపడాలి కానీ పాలకులు పంచుకోవడానికి కాదు" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

**గడ్డిపల్లిలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్..**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కలిసి డిప్యూటీ సీఎం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశాం.ఈ స్కూల్ లో 4వ తరగతి నుండి 12వ తరగతి వరకు క్లాసులు జరుగుతాయి. రూ.200 కోట్ల నిధులతో ఈ స్కూల్ నిర్మాణం చేపట్టాం. ఇందుకోసం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి రావడం చాలా సంతోషంగా ఉంది. ఇక్కడ ఉన్నావారు కాంగ్రెస్ సభ్యులు కారు. వీరంతా మా కుటుంబ సభ్యులు. రాష్ట్ర చరిత్రలో ఈసారి 150 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చింది. సన్న రకాలకు క్వింటాల్‌పై రూ.500 బోనస్ ఇస్తున్నాం-అని చెప్పారు. సంక్రాంతి తర్వాత రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తాం. ఆరోగ్య శ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకూ ప్రజలందరికీ ఉచిత వైద్యం అందిస్తున్నాం. ఇప్పటికే రూ.18వేల కోట్ల పంట ఋణాలు మాఫీ చేశాం. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష మెజారిటీ ఇచ్చినందుకు ధన్యవాదాలు అని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ .. ఈ స్కూల్‌లో నాలుగో తరగతి నుండి 12వ తరగతి వరకు 2000మంది విద్యార్థులు చదుకోవచ్చు. అన్ని కులాల విద్యార్థులు ఈ స్కూల్ లో చదుకోవచ్చు. గడ్డిపల్లి కి స్కూల్ మంజూరు కావడం. ఈ స్కూల్ శంకుస్థాపన కోసం రావడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ ప్రాంతం చాలా అభివృద్ధి చెందుతుంది అని చెప్పారు.

రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా ఇక్కడ రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసాం. ఈ స్కూల్‌లో విద్యార్థులకు స్పోర్ట్స్ తోపాటు పలు రకాల కార్యక్రమాలు ఉంటాయి. 25 ఎకరాలలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం చేస్తాం. టీచర్లు కూడా స్కూల్‌లోనే ఉండేలా చర్యలు తీసుకుంటాం. విద్యావైద్యానికి ప్రభుత్వం ఎక్కువ నిధులు కేటాయిస్తుంది. గత ప్రభుత్వం విద్యా వైద్యానికి రూ.70 కోట్లు కేటాయిస్తే తమ ప్రభుత్వం ఒకేసారి రూ.5000 కోట్లు మంజూరు చేసింది. ప్రతి పైసా ప్రజలు కోసం ఖర్చు పెడతాం. ఈ స్కూల్‌లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి%-% అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత పాలకులది

**రైతు భరోసా విషయంలో పంట భూముల్లో ప్రక్షాళన జరుగుతుంది కాబట్టి కొంత ఆలస్యం జరుగుతుంది**

**పదేళ్లు పాలన చేసి ప్రజాస్వామ్యాన్ని పాతర వేసి 10 నెలల ప్రభుత్వంపై బురదజల్లడం సిగ్గుచేటు**

**రుణమాఫీ కానీ రైతులకు తప్పక మాఫీ జరుగుతుంది**

**ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**నాగర్ కర్నూలు జిల్లా :** ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత పాలకులదేనని పదేళ్లు పాలన చేసి ప్రజాస్వామ్యాన్ని పాతర వేసి 10 నెలల ప్రభుత్వంపై బురదజల్లడం సిగ్గుచేటని ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన నాగర్ కర్నూలులో మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ కానీ రైతులకు తప్పక మాఫీ జరుగుతుందన్నారు. రూ. 1.20 కోట్లతో ఉమామహేశ్వర ఆలయాన్ని ప్రభుత్వం మరింత అభివృద్ధి చేయనుందని మంత్రి జూపల్లి తెలిపారు.

రైతు భరోసా విషయంలో పంట భూముల్లో ప్రక్షాళన జరుగుతుంది కాబట్టి కొంత ఆలస్యం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో గ్రంథాలయాలను బలోపేతం చేయాల్సిన అవసరం



ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు పొద్దున లేస్తే కాంగ్రెస్ పార్టీని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే ఈ రోజు తాము ఏ పని చేయాల్సి వచ్చేది కాదని అన్నారు.

నాగార్జున సాగర్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇందులో భాగంగా సాగర్ బ్యాక్ వాటర్‌లో వాటర్ స్పోర్ట్స్ అందుబాటులోకి తెస్తామని చెప్పారు. అలాగే, నాగార్జున సాగర్, బుద్ధవనంలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో స్టార్ హొటళ్లు నిర్మిస్తామని వెల్లడించారు.


కాగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు రేవంత్ రెడ్డి సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల అమలు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలతోపాటు దేశాన్ని కూడా తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఉద్యోగ నియామకాల అంశంలో సీఎం తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత సాధించిన ప్రగతిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ సీఎం రేవంత్ శనివారం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు స్పందించిన హరీశ్ రావు... సీఎం పేర్కొన్న అంశాలను తప్పుబడుతూ కౌంటరిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలనే కాక దేశాన్నే తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో 1,61,000 పోస్టులు భర్తీ చేసిందన్నారు. కానీ ఈ నియామకాలపై సీఎం తప్పుడు ప్రచారం చేయడం దురదృష్టకరమని హరీశ్ వాపోయారు. ఎన్నికల కోడ్ కారణంగా పెండింగ్‌లో ఉన్న నియామక పత్రాలను ఇచ్చి ఆయా నియామకాలు తామే చేసినట్టు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు.

# రైతులను రోడ్డున పడేసిన రేవంత్ సర్కార్

-మొదటిపేజీ తరువాయి

దళారులు కొన్నారని.. రైతులు చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు గోసపడుతున్నారని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర లేని పరిస్థితి దుస్థితి నెలకొందని.. ఎన్నికలకు ముందు రేవంత్ రైతుల మద్దతు కోరిన విషయాన్ని గుర్తు చేశారు.

ఇప్పుడేఓ రైతులకు మద్దతు ధర ఇవ్వడం లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతీ గింజ కొనుగోలు చేశామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం నెల రోజులైనా కొనడం లేదని.. పగలంతా కోతుల బెడదతో ఇబ్బందులుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ధర్నాలు చేస్తున్నారని, రైతులను రేవంత్ రోడ్డున పడేశారన్నారు. రైతుల ఓట్లు కావాలని గానీ రైతుల వడ్లు వద్దంటున్నారని.. ఒక్కనాడైనా కొనుగోళ్లపై రేవంత్ సమీక్ష నిర్వహించాడా? అంటూ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో రేవంత్ ఊరూరు తిరిగాడని.. ఇప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి చూడాలని డిమాండ్ చేశారు. వడ్లకు రూ.500 బోనస్ బోగస్ అయ్యిందని.. రైతుబంధు దిక్కలేకుండాపోయిందన్నారు. రేవంత్ ప్రభుత్వం రైతుల ఉసురుపోసుకుంటుందని.. ఎక్కడా మక్కల కొనుగోలు కేంద్రాలు పెట్టలేదని.. పత్తికి కూడా మద్దతు ధర రావడం లేదన్నారు. ఆంధ్రా దళారులు ఇక్కడికి వచ్చి ధాన్యం కొనుక్కువెళ్తున్నారని.. రైతులు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకునే పరిస్థితి లేదన్నారు. క్వింటాల్‌కు రూ.500 రైతులు నష్టపోతున్నారన్నారు. సగం మంది రైతులకు రుణమాఫీ జరుగలేదని.. రుణమాఫీకి 31కోతలు పెట్టారని మండిపడ్డారు. కరోనా కష్టకాలంలో కేసీఆర్ రైతుబంధును రైతుల ఖాతాల్లో జమ చేశారని.. కేసీఆర్ 11 సార్లు 72,815 కోట్ల రైతుబంధు ఇచ్చారన్నారు. లక్షా50వేలకోట్లు పెట్టి మూసీ సుందరీకరణ చేస్తారట.. కానీ, రైతులకు మాత్రం సున్నం పెడతాడట అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని.. తడిసిన ధాన్యం



ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. ఐకేపీ సెంటర్లకు కొబ్బరికాయలు కొడితే సరిపోతుందా? అంటూ ప్రశ్నించారు. మంత్రులు ఫొటోలకు ఫోజులిచ్చి పోయారని.. క్షేత్రస్థాయిలో కలెక్టర్లు, ఉన్నతాధికారులు పర్యటించాలన్నారు. రైతుల బతుకు గాల్లో దీపంలో తయారైందన్నారు. సోయాబీన్ రైతులకు ఇప్పటికీ డబ్బులు వేయలేదని.. సిద్దిపేట జిల్లాలో 3.60లక్షల ఎకరాల్లో వరిసాగైందని తెలిపారు. 9లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండాయని పేర్కొన్నారు. అధికారులు మాత్రం 800 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారన్నారు. పండిన పంటలో ఒకటో వంతు కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆరోపించారు. ఇప్పటికే పావలాశాతం వడ్లు బయటకు వెళ్లిపోయానని.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ అంటూ విమర్శించారు.

రేవంత్ ప్రభుత్వానికి రైతుల మద్దతు కావాలి.. కానీ వారు పండించే వడ్లకు మాత్రం కనీస మద్దతు ధర ఎందుకు ఇవ్వరని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల ముందు.. క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తానని ఇదే రైతులకు ఇదే రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. కానీ ఆ హామీ నేటికి అమలు కావడం లేదని చెప్పారు. అయితే ప్రభుత్వం రైతులకు ఇస్తున్న బస్తాలు నాణ్యత లేకపోవడంతో.. క్వింటాకు రూ. 1000 మేర రైతు నష్ట పోతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు.

అలాగే రైతులకు కనీస గిట్టుబాట ధర కూడా రావడం లేదంటూ రైతులు ఆందోళన చెందుతన్నారని ఈ సందర్భంగా హరీశ్ రావు పేర్కొన్నారు. వడ్ల రైతుల పరిస్థితులపై వెంటనే సమీక్ష నిర్వహించి.. చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నేటికి ఎన్ని క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశారో... అలాగే నేటి వరకు రైతుల నుంచి మీరు ఎన్ని క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశారో చెప్పాలని ఈ సందర్భంగా రేవంత్ సర్కార్‌ను హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## కబ్జా చేసిన వారిని వదిలిపెట్టం



**వరంగల్:** వరంగల్‌ను తెలంగాణకు రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దశాబ్దాల కాలంగా సమస్యల్లో ఉన్న మామునూర్ ఎయిర్ పోర్ట్‌కు అవాంతరాలు తొలగిపోయాయని చెప్పారు. ఆదివారం వరంగల్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తే ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు. భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. మాడ వీధులను త్వరితగతిన పూర్తి చేస్తామని మాటిచ్చారు. భద్రకాళి జలాశయాన్ని తాగునీటి జలాశయంగా మారుస్తామని హామీ ఇచ్చారు. భద్రకాళి చెరువును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ చెరువుపై సర్వే చేయించి నిర్మాణాలను తొలగిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## ప్రభుత్వాల తలరాత మార్చేది వారే..

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. ప్రభుత్వాలు ఉంటాయి, పోతాయి కానీ ఉద్యోగులు 30 ఏళ్ల వరకు విధుల్లో ఉంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపేర్కొన్నారు.

**ప్రభుత్వ అదికారులది కీలక పాత్ర ..**

మంత్రులు, ఎమ్మెల్యేల కంటే ప్రజలు ప్రభుత్వ అధికారులను గుర్తు పెట్టుకుంటారని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ అదికారులది కీలక పాత్ర అని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి పరిష్కారిస్తారని.. కానీ కాస్త సమయం కావాలని అన్నారు. ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ వాగ్దానాలు అమలు చేయడంలో ప్రభుత్వానికి ఉద్యోగులు అండగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉద్యోగులే కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వేలాదిమంది ప్రభుత్వ ఉద్యోగులు వన సమారాధనలో పాల్గొన్నారని.. వారికి పరమేశ్వరుడు ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రభుత్వ ఉద్యోగులు సహకారం మరువలేనిదని అన్నారు. తన హయాంలో పని చేసిన అధికారులు ఎంతో మంది దేశ స్థాయిలో ఉన్నత స్థితికి చేరారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

**ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేశా: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**భద్రాద్రి కొత్తగూడెం:** ఏ ప్రభుత్వంలో ఉన్నా తాను ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి పాటుపడ్డానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఇవాళ(ఆదివారం) జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... గత 40 ఏళ్లుగా ఇల్లందు నియోజకవర్గంతో తనకు అనుబంధం ఉందని తెలిపారు. ఆదివాసీలు గిరిజనులు ఎక్కువగా ఉన్న భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజక వర్గాల్లో ఎక్కువ సమయం కేటాయించానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎర్ర బస్సు, కరెంట్ బల్బు చూడని గుండాల ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారులకు ప్రగతి బాట పట్టించానని తెలిపారు. రేవంత్ రెడ్డి పాలనలో ఇచ్చిన వాగ్దానాలు అన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.18 వేల కోట్లు రుణమాఫీ చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రూ. 2 లక్షల పైన రుణమాఫీ ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని మాటిచ్చారు. భద్రాచలం శ్రీ రామచంద్రుడు సాక్షిగా రేవంత్ రెడ్డి ఇచ్చిన రుణమాఫీ వాగ్దానం నెరవేర్చామని అన్నారు. అధిక వర్షాల వల్ల పత్తి దిగుబడులు తగ్గాయని.. గిట్టుబాటు ధర వచ్చేలా సీసీఐ ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టిందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు లాభాలు వస్తాయని అన్నారు. పత్తి సాగుతో నష్టపోకుండా ఆయిల్ పామ్ సాగు ఇల్లందు నియోజక వర్గంలో చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

## కుట్ర గణనగా కులగణన చేయొద్దు..

## కాంగ్రెస్ పార్టీ సర్కస్‌గా సర్కార్ కసరత్తు మారుస్తారా..

**నిలదీసిన స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయ గౌడ్**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ సర్వే వెనక సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ ప్రయోజనాలు కనిపిస్తున్నాయేకానీ బీసీలకు ఒరిగే లాభాలేవీ ఉండేలా లేవని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ సందేహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటి సర్వే అనేక అనుమానాలకు ఆస్కారం కల్పించేలా ఉందని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్ ద్వారా గానీ, బీసీ కమిషన్ చట్టాన్ని సవరించి గానీ, పూర్తి అధికారాలిచ్చి కమిషన్‌కు న్యాయబద్ధత కల్పించడం ద్వారా శాస్త్రీయ సర్వేకు మార్గం చూపకుండా, ప్రభుత్వమే గందరగోళం సృష్టిస్తున్నదని ఆరోపించారు. కర్ణాటకలో మాదిరిగా బీసీ కమిషన్ కు అధికారాలు కల్పిస్తే, ప్రణాళికా విభాగాన్ని నోడల్ ఏజన్సీగా నియమించుకొని కమిషన్ న్యాయబద్ధమైన, గణించదగిన డేటాను సేకరిస్తుందని ఆంజనేయ గౌడ్ పేర్కొన్నారు. కానీ 199,47,18 జీవోల మధ్య స్పష్టత లేకపోవడంవల్ల సర్కార్ చేపడుతున్న సర్వే దేని కోసమో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేను కావాలనే న్యాయపర సమస్యల్లోకి నెట్టేలా నిర్వహిస్తున్నదన్నారు. ఒంటిపూట బడుల తర్వాత, ప్రాథమికోపాధ్యాయులు ఇండ్లలో ఎవరూ ఉండని మధ్యాహ్నం వేళల్లో, ఏ సమాచారం సేకరిస్తారని ప్రశ్నించారు. పైగా ఏ ఒత్తిడి లేకుండా నిష్పక్షపాతంగా, వాస్తవ సమాచార సేకరణ చేయల్సిన సర్వే ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ జోక్యం దేని కోసమని ప్రశ్నించారు. అసలు ఇంటింటి సర్వే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నదా, కాంగ్రెస్ పార్టీ చేపడుతుందా అని ఆంజనేయ గౌడ్ అనుమానం వ్యక్తం చేశారు. సర్కార్ కసరత్తును కాంగ్రెస్ సర్కస్ గా నిర్వహించాలనుకోవడం దారుణమన్నారు. హస్తం పార్టీ నేతల జోక్యం వల్ల గ్రామాల్లో సర్వే ప్రభావితమై, సామాజిక వర్గాల లెక్కలు తలకిందులయ్యే ప్రమాదముందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణన కోసం ఈ నెల ఐదో తేదీవివిధ వర్గాలతో సమావేశం కావడానికి రాహుల్ గాంధీ ఎవరని, రాష్ట్ర ప్రభుత్వంలో ఆయనకున్న బాధ్యతలేంటని ప్రశ్నించారు. ఇదే పద్ధతిలో ప్రభుత్వం కులాలు, కుటుంబాల వివరాలు సేకరిస్తే, బీసీలకు తీరని ద్రోహం జరగడం ఖాయమని ఆంజనేయ గౌడ్ తేల్చి చెప్పారు. రేవంత్ రెడ్డి సర్కార్ కులగణను కుట్రగణనగా మార్చేస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కోర్టు తీర్పులను, విపక్షాల సూచనలను గమనంలోకి తీసుకొని సామాజిక, ఆర్థిక, రాజకీయ సర్వే నిర్వహించాలని ఆంజనేయ గౌడ్ డిమాండ్ చేశారు.

## సీఎం ట్రాప్‌లో బీఆర్ఎస్?

**హైదరాబాద్ :** మరో ఏడాదిలో కేసీఆర్ పేరు ఎక్కడా వినపడకుండా చేస్తా. కేటీఆర్‌తోనే కేసీఆర్‌ను బయటకు రాకుండా చేస్తా. తర్వాత కేటీఆర్, హరీష్ పోటీలో కేటీఆర్ కనిపించకుండా పోతాడు. హరీష్ ను ఎలా డీల్ చేయాలో మాకు తెలుసు "... ఈ కామెంట్స్ అన్నీ సీఎం రేవంత్ రెడ్డివి. ఆయన ఎక్కడ అన్నారు అంటే ఆధారాలు ఉండవు. ఎందుకంటే ఆఫ్ ది రికార్డుగా మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఇష్టాగోష్టి మాటలు. మీడియా ప్రతినిధులతో మాట్లాడితే ఆటోమేటిక్ గామీడియాలో వస్తాయి. వచ్చాయి కూడా. ఈ మాటలు విన్న తర్వాత బీఆర్ఎస్ నేతలకు బీపీ రాకుండా ఉంటుందా ?. వచ్చింది కూడా. చాలా మంది వచ్చి ..కేసీఆర్ పేరును లేకుండా ఎవరూ చేయలేరని ప్రకటించారు. రేవంత్ రెడ్డి ఇలాంటి చిట్ చాట్‌లలో చాలా సార్లు సీరియస్ కామెంట్స్ చేశారు. అన్నీ రాజకీయపరమైనవే. వాటిపై బీఆర్ఎస్ నేతలు ఆవేశపడుతూంటారు. వివాదం అయినప్పుడు అసల రేవంత్ ఎక్కడ ఆ మాటలు అన్నారని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తే బీఆర్ఎస్ వద్ద సమాధానం ఉండదు. అందుకే హరీష్ రావు చాలా సార్లు రేవంత్ రెడ్డి చిట్ చాట్‌లలో చేస్తున్న వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేశారు. తప్పుదోవ పట్టించేందుకు రేవంత్ రెడ్డి ఇలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

# సంపాదకీయం

## ఏడాది ముందే తమిళ సినిమా

తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ వారసుడిగా.. ఉదయనిధి స్టాలిన్ డిప్యూటీ సీఎంగా ప్రమోట్ కావడం అధికార పార్టీలో వారసత్వ రాజకీయాలను స్పష్టం చేశాయి. ఇక, తమ తాత, తండ్రిలా డీఎంకే సారథిగా.. పెరియార్ రాజకీయాలకు నిజమైన నీలి వారసుడిని అని నిరూపించుకోడానికి ఉదయనిధి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగానే, సనాతన ధర్మానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తున్నారు.ద్రవిడ ఓటర్ల పునాదిని మరింత బలంగా ఏకీకృతం చేయడానికి కూడా ప్రయత్నిస్తున్నారు. సరిగ్గా ఈ సమయంలోనే.. విజయ్ తన పొలిటికల్ అస్త్రాన్ని ఉదయనిధిపై గురిపెట్టాడు. అవినీతి, వంశపారపర్య రాజకీయాలను పెంచి పోషిస్తున్న డీఎంకే పార్టీనే తమ టివికె పార్టీకి రాజకీయ శత్రువు అని విజయ్ కచ్చితంగా చెప్పాశారు. అయితే, పెరియార్ మూలాల నుండే పుట్టిన మరో పార్టీ, ఏఐఏడీఎంకేపైన మాత్రం మౌనం వహించారు. అధికారంలో లేదనో.. ఇకపై, అధికారంలోకి రాదనో కానీ, విజయ్ దాని ఊసే ఎత్తలేదు. తాను ఎంచుకున్న రాజకీయ ఎత్తుగడలో ప్రత్యర్థి ఉదయనిధే అన్నట్లు మాట్లాడారు.ప్రస్తుతం, ఎడప్పాడి పళనిస్వామి సారథ్యంలో ఉన్న ఏఐఏడీఎంకే బలం చిన్న చిన్నగా సన్నగిల్లుతోంది. జయలలితా మరణం తర్వాత ఆ పార్టీ తమిళనాడులో శక్తిని కోల్పోయింది. ఒకప్పుడు ఎదురులేకుండా వెలిగిన పార్టీ కావడం వల్ల అక్కడక్కడా ఉనికి మిగిలుంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఈ పార్టీకి వచ్చిన ఓట్లు కేవలం 23% శాతం. ఒక విధంగా, ఫర్వాలేదు అనుకునేంత ఓట్లు సంపాదించుకున్నా ప్రస్తుతం ఆ పార్టీ దాదాపు ఖాళీ అవుతున్నట్లే కనిపిస్తుంది. అయితే, ఏఐఏడీఎంకేకు కచ్చితంగా నమ్మకమైన ఓటర్లు ఉన్నారనడంలో సందేహం లేదు. అందుకే, విజయ్ ఆ పార్టీని టచ్ చేయలేదు.ఏఐఏడిఎంకె పార్టీపై దాడి చేయకపోవడం వల్ల చీలిపోయిన ఎఐఎడిఎంకె అనుకూల ఓట్లను.. అలాగే, పెరియార్‌ను వ్యతిరేకిండంతో వచ్చిన మత అనుకూల ఓటర్ల సమూహాలను ఏకతాటిపైకి తీసుకురావడానికి విజయ్ ప్రయత్నించాడు. తమిళనాడు ఓట్ షేర్లను చూస్తే.. డిఎంకె, ఎఐఎడిఎంకెలకు సంబంధం లేకుండా ఉన్న ఓటు బ్యాంక్ 40% ఉంది. దీని కోసం చిన్నచిన్న పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో ఈ ఓటర్లను ఏ పార్టీ ఆకర్షించలేకపోతుంది. కాబట్టి, సరికొత్త ఎత్తుగడతో ఈ ఓట్లను విజయ్ ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.ఇక, పెరియార్ సిద్ధాంతాలకు అనుకూలమైన డిఎంకెలో? ఎక్కువగా నాస్తికవాదులు, బ్రాహ్మణిజానికి వ్యతిరేకులు ఉన్నారు. అయితే, తమిళనాడులో చెప్పొకోదగ్గ ఓట్ల శాతం ఉన్న మరే ఇతర పార్టీ అలా లేదు. ఒక విధంగా, డిఎంకెలో కూడా బయటకి చెప్పకుండా పెరియార్ సిద్ధాంతాలను వ్యతిరేకించేవారు కూడా లేకపోలేదు. సరిగ్గా, ఈ పరిస్థితినే విజయ్ క్యాష్ చేసుకోడానికి ప్రయత్నిస్తున్నారు. అలాగని విజయ్ పెరియార్‌కు పూర్తి వ్యతిరేకి కాదు. విజయ్ పెరియార్‌ను ఆదర్శంగా తీసుకున్నట్లు తన మొదటి రాజకీయ గర్జన సభ ఎంట్రీ కటౌట్‌లోనే స్పష్టం చేశారు.అయినప్పటికీ, నాస్తికత్వం, బ్రాహ్మణ వ్యతిరేకత నుండి దూరంగా ఉన్నట్లు కూడా విజయ్ సంకేతాలు పంపారు. పార్టీ సిద్ధాంతానికి అనుగుణంగా ఉదయనిధి, మత వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తుంటే.. విజయ్ సంఘ సంస్కర్తగా ఉన్న పెరియార్‌ను మాత్రమే స్వీకరింస్తానని చెబుతున్నారు. దీనితో తన రాజకీయాల పరిధిని పెంచుకుంటున్నారు. తమిళ స్టార్ హీరోగా విజయ్‌కి ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌లో ఈ ప్రభావం ఉండకుండా కూడా జాగ్రత్త పడుతున్నారు. అందుకే, ద్రావిడ రాజకీయాల గమనాన్ని నిర్వచించడంలో కొత్త వైఖరిని చూపిస్తున్నాడు.అయితే, ఉదయనిధి తమిళనాడు ఉప ముఖ్యమంత్రి అయిన సమయంలోనే.. తన మొదటి రాజకీయ సినిమాను విజయ్ రిలీజ్ చేశారు. తన సొంత రాజకీయ పార్టీని ప్రకటించి, సంచలనం రేపాడు. రజనీకాంత్, కమల్ హాసన్‌లా కాకుండా.. ఎంజీఆర్, జయలలిత, కరుణానిధి, విజయకాంత్ లాగా.. విజయ్ తమిళ రాజకీయాల్లో ఒక ఒరవడిలా బలమైన పునాదితో వచ్చారు. 'విజయ్‌మక్కల్ ఇయక్కమ్' అనే తన అభిమానుల పార్టీ ఇప్పటికే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి సంచలన విజయం సాధించింది.అందుకే, తమిళనాడు రాజకీయాల్లో విజయ్‌కి డీఎంకే అతిపెద్ద ప్రత్యర్థిగా మారింది. అయితే, అట్టడుగు స్థాయిలో ప్రజలతో మమేకమయ్యేలా ఉదయనిధి స్టాలిన్‌కి అట్టడుగున సంస్థాగత నిర్మాణం ఉంది. కానీ, విజయ్ ఆ స్థాయిలో వ్యవస్థను రూపొందించుకోవడం అంత సులువు కాదు. సినిమా డైలాగులకు ఏ మాత్రం తగ్గని మాస్ స్పీచ్ ఇచ్చినప్పటికీ.. తమిళనాడు నిర్మించుకున్న ద్రవిడ పునాదులపై నిలబడిన జనాన్ని గెలిపించడంలో విజయ్ ఇంతగా రాణించలేదన్నది కొందరు నిపుణులు అంటున్న మాట. విజయ్ పొలిటికల్ డైలాగుల ప్రభావం కన్నా.. విజయ్ వేసిన పొలిటికల్ ప్లాన్ చాలా సమర్థవంతంగా ఉందనడంలో సందేహం లేదు. రాజకీయాల్లోకి అడుగు పెట్టకముందే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో గ్రౌండ్‌వర్క్‌ను పూర్తి చేసిన 'విజయ్‌మక్కల్ ఇయక్కమ్' బలం కావాల్సినంత కాన్ఫిడెన్స్ ఇచ్చింది. ఇక, తమిళనాడులో సినిమాలకు, రాజకీయాలకు మధ్య విడదీయరాని సంబంధం గట్టిగా పెనవేసుకోని ఉంది. అందుకే, విజయ్ ఇచ్చిన సూచనలు, ప్లాన్ చేసిన నేపథ్యం, ప్రస్తుత ఒరవడి ఈసారి తళపతి విజయ్‌కి సీఎం ట్యాగ్ ఇస్తాయేమో చూడాలి. అయితే, అసెంబ్లీ ఎన్నికలకు మరో ఏడాదికి పైగా సమయం ఉంది కాబట్టి, విజయ్ తన పార్టీని ఎలా రెడీ చేస్తాడన్నది తెలియాలి. ఏది ఏమైనప్పటికీ? తమిళనాడులో మరోసారి ఇద్దరి కథానాయకులతో నడిచే మాస్ మ్యాట్నీ షో తప్పదు.

# అసమానతలతోనే ఆర్థిక విభజన



ఈ సంవత్సరం సెప్టెంబర్ మాసంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి (ఈఏసీ-పీఎం), 'రిలేటివ్ ఎకనామిక్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్: 1960-61 టు 2023-24' శీర్షికతో ఒక పత్రాన్ని విడుదల చేసింది. ఇది, దేశ ఆదాయంలో ప్రతి రాష్ట్ర వాటాను, అఖిల భారత సగటుతో పోల్చితే తలసరి ఆదాయ వివరాలను తెలియజేస్తుంది.ఈ వివరాలు, దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రతీ రాష్ట్ర ప్రాముఖ్యతను, అఖిల భారత స్థాయికి సంబంధించి ప్రతి రాష్ట్ర పౌరుల సగటు సంక్షేమాన్ని తెలియజేస్తాయి. ఈ సగటు, అసమానతల్ని దాస్తుంది. ఉదాహరణకు, దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యధికంగా సహాయపడే మహారాష్ట్ర, జాతీయ సగటులో 150 శాతం తలసరి ఆదాయాన్ని కలిగి ఉంది. అయితే దానిలో ధనిక ప్రాంతమైన ముంబై, పేదరికం కారణంగా రైతు ఆత్మహత్యలకు ప్రసిద్ధి చెందిన విదర్భ ప్రాంతాలు ఉన్నాయి. ముంబైకి చెందిన ధనికులు అత్యధిక మొత్తంలో ప్రత్యక్ష పన్నులు చెల్లిస్తారు, ముంబై నగర మున్సిపాలిటీ దేశంలోనే ధనికమైనది. కానీ అక్కడ పౌర జీవనానికి ఇబ్బందికరంగా పెద్దపెద్ద మురికివాడలున్నాయి. ఈ నివేదిక, భారతదేశ పశ్చిమ, దక్షిణాది ప్రాంతాలు స్థిరమైన మెరుగైన పనితీరును, తూర్పు రాష్ట్రాల బలహీనమైన పనితీరును సూచిస్తుంది. ఉత్తరాది రాష్ట్రాల్లో హర్యానా, ఢిల్లీ మినహా అన్ని రాష్ట్రాల పనితీరు బలహీనంగా ఉంది. మొత్తంగా చూస్తే, దేశంలో ఆర్థిక విభజన పెరుగుతుంది, ఇది సమాఖ్య(ఫెడరల్) వ్యవస్థ, వైవిధ్యం కలిగిన భారతదేశం లాంటి దేశానికి మంచిది కాదు.ఈ పెరుగుతున్న అంతరం ఫెడరలిజాన్ని (సమాఖ్యా వాదం) ప్రశ్నించడానికి దారితీస్తుంది. ఇటీవల కాలంలో ధనిక రాష్ట్రాల ప్రతినిధులు కేరళలో ఒక సమావేశాన్ని నిర్వహించి, కేంద్రం నుండి తమకు న్యాయబద్ధంగా అందాల్సిన వనరులు అందడం లేదని వారన్నారు. కేంద్రం, తమకు తిరిగి ఇచ్చే నిధుల కన్నా తాము కేంద్ర నిధికి సమకూర్చేది ఎక్కువగా ఉంటుందని వారంటున్నారు. 2000 సంవత్స రంలో కూడా పదకొండవ ఆర్థిక సంఘం చేసిన అధికార మార్పిడికి నిరసనగా 'విజయవంతమైన రాష్ట్రాల సమావేశం' ఒకటి జరిగింది. ఆ విధంగా సమాఖ్య స్ఫూర్తి నెమ్మదిగా బలహీనపడుతూ వస్తుంది. దక్షిణాది రాష్ట్రాలు మెరుగ్గా పని చేయడం ప్రారంభిం చడానికి చిహ్నంగా ఈ నివేదిక సరళీకరణ విధానాన్ని (లిబరలై జేషన్) చేర్చింది.కానీ ఇది కారణాల వివరాల్లోకి వెళ్లడం లేదు. ఇది ఒడిశా ఉన్న తూర్పు తీర ప్రాంతాలను కూడా మెరుగైన ప్రాంతాలుగానే సూచిస్తుంది. అయితే కొన్ని రాష్ట్రాల బలహీనమైన పనితీరు, మరికొన్ని రాష్ట్రాల మెరుగైన పనితీరుతో ముడిపడి ఉంటుందా? పెట్టుబడులే ఉత్పత్తిని నిర్ణయించే ముఖ్యమైన అంశం. పెట్టుబడి స్థాయి ఎంత ఎక్కువగా ఉంటే ఆర్థిక వ్యవస్థ పరిమాణం కూడా అంతే ఎక్కువ స్థాయిలో ఉంటుంది. కాబట్టి, ఇంకా సంపూర్ణ విశ్లేషణ జరగాలంటే, ప్రతి రాష్ట్రంలోని పెట్టుబడి స్థాయి మరియు పెట్టుబడి రేటును అధ్య యనం చేయాల్సిన అవ సరం ఉంది. ఆర్థిక ప్రయోజనాలు సాధించిన రాష్ట్రాల పెట్టుబడుల రేటు, పేద రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉంటుం ది కాబట్టి ఆ రాష్ట్రాల పనితీరు మెరుగ్గా ఉంటుంది. పెట్టుబడులు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల నుండి వస్తాయి. మొదటిది విధాన నిర్ణయాలపై ఆధారపడి ఉంటుం డగా, రెండోది లాభాల అంచనాల పై ఆధారపడి ఉంటుంది. స్వల్పకాలిక లాభాలు సమకూరక పోయినప్పటికీ కూడా ప్రభుత్వం ఒక వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి పెట్టుబడులు పెట్టవచ్చు. కానీ పన్ను మినహాయింపులు, విద్యుత్ ధరల్లో రాయితీలు లాంటివి ప్రభుత్వం కల్పించకుంటే ప్రైవేట్ రంగం పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధపడదు. ఖచ్చితంగా లాభాలు ఉంటాయనే హామీ గల పెద్ద మార్కెట్లున్న అభివృద్ధి చెందిన ప్రాంతాల్లోనే స్వంతంగా పెట్టుబడులు పెట్టేందుకు ప్రైవేట్ రంగం ముందుకొస్తుంది. కాబట్టి, ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ లాంటి పట్టణ ప్రాంతాలను పెట్టుబడికి గమ్యస్థానాలుగా ప్రాముఖ్యతను ఇస్తున్నారు. ఢిల్లీని ఆనుకొని ఉన్న హర్యానా (అత్యంత ఎక్కువ తలసరి ఆదాయంతో) కూడా బాగానే లాభపడింది. ఇతర కారణాలతో కోల్‌కతాకు ప్రాధాన్యత ఇవ్వలేదు. ఎగుమతుల ద్వారా బయటి మార్కెట్లకు చౌకగా సమీపించే అవకాశాలు ఉండడం వల్ల కోస్తాతీర ప్రాంతాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు. పెట్టుబడికి అవసరమయ్యే దిగుమతులు కూడా చాలా చౌకగా అందుబాటులో ఉండవచ్చు.

రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండడం, నాణ్యమైన పరిపాలన,లాభాల్ని నిర్ణయించే కీలకమైన అంశాలుగా ఉంటాయి. ధనిక రాష్ట్రాలు ఈ రెండు అంశాల్లో మెరుగ్గా ఉంటూ, ఎక్కువ పెట్టుబడుల్ని ఆకర్షిస్తున్నాయి. మెరుగైన పాలన కూడా మెరుగైన, నాణ్యమైన విద్య, ఆరోగ్యంతో ముడిపడి ఉంటుంది. ఇది, మరింత ఉత్పాదకశక్తి అందుబాటులో ఉండేందుకు దారి తీస్తుంది. కానీ, పేద రాష్ట్రాల నుండి ధనిక రాష్ట్రాలకు భారీగా వలసలు ఉంటున్న కారణంగా ఇది కీలకమైన అంశం కాదు. మొత్తం పెట్టుబడిలో, ప్రైవేట్ పెట్టుబడి 75 శాతంగా ఉంది. 1991లో నూతన ఆర్థిక విధానాల(ఎన్ఈపి) ప్రారంభం తరువాత ప్రముఖ రంగంగా ఉన్న ప్రభుత్వ రంగం పాత్ర మార్కెట్లకు మారింది. కాబట్టి, లాభాలు ఎక్కువగా ఉంటున్న ధనిక రాష్ట్రాలకు ఎక్కువ పెట్టుబడులు తరలిపోతున్నాయి. 1991 తరువాత పెట్టుబడులకు మార్గనిర్దేశం చేసే ఆర్థిక రంగం మరింత ప్రముఖ రంగంగా మారింది. పేద రాష్ట్రాల్లో గృహ పొదుపులు గణనీయంగా ఎక్కువ లాభాలు అందించే ధనిక రాష్ట్రాలకు మళ్లిస్తున్నారు. ధనిక రాష్ట్రాలతో పోల్చి చూసినప్పుడు పేద రాష్ట్రాల డిపా జిట్లు పరపతి నిష్పత్తి తక్కువగా ఉండటాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. ఈ పెట్టుబడి మళ్లింపు హెచ్చుతగ్గుల పెరుగుదలకు దారితీస్తుంది.చివరిగా, తక్కువ ఉత్పాదకత, తక్కువ ఆదాయాలు గల అసంఘటిత రంగంలో పనిచేసే పేద రాష్ట్రాలు పెద్ద వాటాను కలిగి ఉన్నాయి. ఈ నూతన ఆర్థిక విధానం, సంఘటిత రంగానికి చాలా అనుకూలంగా ఉంటూ వస్తోంది. ఈ సంఘటిత రంగానికి సరుకు రవాణా కారిడార్లు, హైవే ల నిర్మాణం తోడ్పడింది. కాబట్టి, సంఘటిత రంగం, అసంఘటిత రంగాన్ని దెబ్బతీసి, ధనిక రాష్ట్రాల వేగవంతమైన అభివృద్ధికి ఆజ్యం పోసింది. క్లుప్తంగా చెప్పాలంటే, ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి పత్రం తెలిపిన విధంగా, 'సరళీకరణ విధానాల' ప్రారంభం నుండి రాష్ట్రాల మధ్య విభజన పెరుగుదలలో నూతన ఆర్థిక విధానాలు (ఎన్ఈపి) ఒక ప్రధానమైన పాత్రను పోషించాయి. పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాల సమస్యలు ప్రత్యేకమైన కోవకు చెందినవి. రెండు రాష్ట్రాల్లో కూడా వామపక్ష ఉద్యమాలు, కార్మిక సమరశీలత చాలా బలంగా ఉన్నాయి. కాబట్టి, ప్రైవేట్ రంగం ఈ రాష్ట్రాల్లో చాలా తక్కువగా పెట్టుబడులు పెట్టాయి. వ్యూహాత్మక కారణాలతో భారతదేశ సరిహద్దు రాష్ట్రాలకు చాలా తక్కువ ప్రభుత్వ పెట్టుబడులు అందాయి. ప్రైవేట్ రంగాలను భయపెట్టిన తిరుగుబాట్ల వల్ల కూడా పెట్టుబడులు తక్కువగా వచ్చాయి. ప్రభుత్వ పెట్టుబడితో కేంద్రం రాజకీయాలు చేస్తుందని ప్రతిపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి. తరచుగా వినిపించే 'డబుల్ ఇంజన్‌కి సర్కార్' అనే నినాదమే దీనికి నిదర్శనం. రాజకీయ సంకేతాలు ముఖ్యమైనవి కాబట్టి భారతదేశంలో పెరుగు తున్న ఆశ్రితవాదం (క్రోనిజం) కూడా పెట్టుబడి నిర్ణయాలను ప్రభావితం చేస్తుంది. ఇది, ఇతరులకు చిక్కులు పెంచే క్రమంలో ఆశ్రితులకు నష్టాలు తగ్గించడం ద్వారా పెట్టుబడి వాతావరణాన్ని చెడగొడుతుంది. ఫలితంగా పేద రాష్ట్రాలపై ప్రభావాన్ని చూపే మొత్తం పెట్టుబడి రేటులో ఒక క్షీణత ఏర్పడుతుంది.నల్ల ఆర్థిక వ్యవస్థ కూడా పేద రాష్ట్రాల్లో దామాషా ప్రకారం ఎక్కువగానే ఉంది. ఇది, విధాన వైఫల్యం, బలహీన పాలన కారణంగా పెట్టుబడి వాతావరణాన్ని చెడగొట్టి, వారు స్వీకరించే పెట్టుబడిని తగ్గిస్తుంది. కాబట్టి, ఇది వాటి పెరుగుదల సామర్థ్యాన్ని తగ్గిస్తుంది.

వివిధ రాష్ట్రాల ఆర్థిక పనితీరులో కొనసాగుతున్న వ్యత్యాసాలు సమాఖ్య వ్యవస్థకు ముప్పు తెస్తున్నాయి. అందుకే ఈ ధోరణిని తిప్పికొట్టాలి. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యత్యాసాల్ని కొనసాగించడం కూడా సరైనది కాదు. దీనికి వెనుకబడిన రాష్ట్రాల్లో ప్రైవేట్ పెట్టుబడుల ధోరణి, బలహీన పరిపాలన, నాసిరకం మౌలిక సౌకర్యాల ధోరణిని తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది. కేంద్రం, రాష్ట్రం రెండూ చర్యలు చేపట్టాలి. రాష్ట్రాలు, వాటి అధికార పరిధిలో పాలనను మెరుగుపరిచి, అవినీతిని అరికట్టాలి. సామాజిక రంగాల్లో ప్రభుత్వ వ్యయాలను గణనీయంగా పెంచాలి. మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థలో అధికారిక ఆజ్ఞల తో పేద రాష్ట్రాల్లో ప్రైవేట్ పెట్టుబడులు పెంచకూడదు. అసంఘటిత రంగాన్ని దెబ్బతీసి సంఘటిత రంగానికి అనుకూలంగా వ్యవహ రిస్తున్న కేంద్ర వైఖరిలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. అసంఘటిత రంగం పై దృష్టి సారిస్తే, అట్టడుగు వర్గాల ఆదాయాలు పెరగడం, ఆ పెరుగుదల పేద రాష్ట్రాల్లో డిమాండ్, ఉత్పత్తిని పెంచుతుంది. ఈ రాష్ట్రాల్లో డిమాండ్ పెరగడం వల్ల, ఆ డిమాండ్ ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షిస్తుంది. డిమాండ్ కొరత కారణంగా సంఘటిత రంగానికి కూడా లాభం జరుగుతుంది. వారికి పెట్టుబడిని పెంచుకోడానికి తగినన్ని వనరులు ఉన్నాయి కాబట్టి వారికి ప్రభుత్వం నుండి మరిన్ని రాయితీల అవసరమేమీ లేదు. అంటే ఈ విధానపరమైన మార్పుల వల్ల, ధనిక రాష్ట్రాలు అభివృద్ధి చెందవని కాదు, కేవలం అసమానతలు తగ్గుతాయి. ఇది ఫెడరలిజంను బలోపేతం చేసే, దేశ ఐక్యతను కాపాడేందుకు సహాయపడే అభివృద్ధి అవుతుంది.

# జర్నలిస్టులకు ఆదర్శం జిఎస్ వరదాచారి

వయోధిక పాత్రికేయులు, వయోధిక పాత్రికేయ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, జి. ఎస్. (గోవర్ధన సుందర) వరదాచారి నిబద్ధత కలిగిన జర్నలిస్టు, ఎందరో గ్రామీణ జర్నలిస్టులకు మార్గ నిర్దేశనం చేశారు. చాలా మంది జర్నలిస్టులకు దిక్కూ, దిక్సూచి. వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్, హౌసింగ్ సొసైటీ , ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ తో పాటు తెలుగు యూని వర్సిటీలో కూడా తన సేవలను అందించారు. జి.ఎస్. వరదాచారి సీనియర్ తెలుగు భాషా సినీ విమర్శకుడు, పాత్రికే యులు.1988లో పదవీ విరమణ చేసే వరకు ఆంధ్రభూమి పత్రికకు సహ సంపాదకుడిగా ఉన్నారు. వరదాచారి 1932, అక్టోబరు 24న నిజామాబాదు జిల్లాలోని ఆర్మూరులో జన్మించారు. నిజాం పాలనలో బాల్యమంతా గడిసిన వరదాచారి, ఉస్మానియా విశ్వ విద్యాలయంలో డిగ్రీ, పి.జి. డిప్లమా ఇన్ జర్నలిజం చదివారు. తరువాత కొంతకాలం 'ది హిందూ' పత్రికలో ఇంటర్న్‌షిప్ చేశారు. 'కృష్ణా పత్రిక'ను తొలిసారిగా చదివిన వరదాచారి ఆ పత్రికకు పాఠకులుగా మారి, 1948లో ఆంధ్ర జనత పత్రికతో తన జర్నలిజం వృత్తిని ప్రారంభించారు. జర్నలిజం డిగ్రీతో ప్రవేశించిన అతికొద్ది మంది జర్నలిస్టులలో వరదాచారి ఒకరు. నాన్ ముల్కీ సంఘటనలు, ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత జరిగిన చరిత్రకు ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వరదాచారి రాసిన సంపాదక లేఖగా పంపిన 'స్వతంత్ర' అనే రచనను పత్రిక వ్యాసం రూపంలో ప్రచురించింది. అదే ఆయన తొలివ్యాసం. ఆంధ్రభూమి, ఈనాడు పత్రికల్లో జర్నలిస్టుగా పని చేశారు. తెలుగు భాషోద్యమ సమాఖ్య ఉపాధ్యక్షుడిగా ప్రభుత్వంలో తెలుగు భాష వినియోగం కోసం పోరాడారు. తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిజం విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాత్రికేయ రంగంలో తెలుగు విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. పత్రకార్ శిరోమణి బిరుదు (మొట్ట మొదటి హిందీ పత్రిక ఉదంత మార్తాండ్ 150వ వార్షికోత్సవం సందర్భంగా 1976, నవంబరు 26న కోల్‌కతాలో జరిగిన సర్వ భాష పత్రకార్ సమ్మేళనంలో), దాసరి గోల్డ్ మెడల్ ఉత్తమ ఫిల్మ్ జర్నలిస్ట్, (1986), పత్రీకా రచనాచార్య బిరుదు (అక్టోబర్ 24, 1992న షష్టిపూర్తి కార్యక్రమంలో కిన్నెర సంస్థ), తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజంలో ప్రతిభా పురస్కారం (1999), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉత్తమ జర్నలిస్ట్‌గా విఆర్ నార్ల జీవన సాఫల్య పురస్కారం - 2005, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉగాది పురస్కారం (2006), తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ పురస్కారం (26 ఫిబ్రవరి 2007) అందుకున్నారు. 1956 జూన్ నుండి - 1961 మార్చి వరకు ఆంధ్ర జనత పత్రికలో అసిస్టెంట్ ఎడిటర్ గా, 1961నుండి 1982 వరకు ఆంధ్రభూమి దినపత్రికలో... న్యూస్ ఎడిటర్ గా విశ్రాంతులు (చాలాకాలం 'ఆయనే ఆంధ్రభూమి, ఆంధ్రభూమే ఆయన' అనే పేరు ఉండేది), 1983 నవంబర్ 21నుండి 1988 డిసెంబర్ 26 వరకు ఈనాడు దినపత్రిక ఉప సంపాదకులుగా,1963-64 జర్నలిస్టుల సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షుడుగా, 1964-1966 ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ప్రధాన కార్యదర్శిగా, 1980-1981 అధ్యక్షులుగా, 1980-81 ప్రెస్ క్లబ్ స్థాపక కార్యదర్శిగా, 1975-78 ఎ.పి. సినీగోయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, 1977 నుంచి. జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా, రచన జర్నలిజం కళాశాల నిర్వహణ మండలి సభ్యత్వం కలిగి, 23 డిసెంబర్ 1988 డిసెంబర్ 23 నుండి సుదీర్ఘ కాలం తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిజంలో విజిటింగ్ ప్రొఫెసర్ గా పని చేశారు. రాష్ట్ర ప్రభుత్వ చలన చిత్ర సబ్సిడీ కమిటీ ఉన్నంత కాలం (1976-78) సభ్యత్వం,. జాతీయ చలన చిత్రాభివృద్ధి సంస్థ వారి స్క్రిప్టు కమిటీ సభ్యత్వం, తెలుగు అకాడమీ వారి పరిపాలనా న్యాయ పదకోశం - సలహా సంఘ సభ్యత్వం - 1981 రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సాంస్కృతిక వ్యవహారాల రాష్ట్ర సలహా మండలి సభ్యత్వం 1981. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ సభ్యత్వం - 1999-2001 నందీ చలన చిత్రాల అవార్డుల కమిటీ సభ్యత్వం కలిగి ఉన్నారు. ఇలాగేనా రాయడం, దిద్దుబాటు , నార్ల వెంకటేశ్వరరావు , మన పాత్రికేయ వెలుగులు, జ్ఞాపకాల వరద, నూరేళ్ళ పత్రికా రచన, తెలుగు పత్రికల పుట్టుక ... తదితర రచనలతో పాటు జర్నలిజం కోర్సు పుస్తకాలు కూడా రాశారు. ఇందిరాగాంధీ ఓపెన్ యూనివర్సిటీ పి.జి.డిప్లొమా విద్యార్థుల కోసం భారత రాజ్యాంగం- డా. బి.ఆర్. అంబేద్కర్, పాఠ్యాంశం, సార్వత్రిక విశ్వ విద్యాలయం వారికోసం పత్రికా చట్టాలు పాఠ్యాంశం రాశారు. అనేక పుస్తకాలకు సంపాదక మండలి సభ్యులుగా (పత్రికా పదకోశం) ఉన్నారు. రేడియో టీవీలలో అనేక ప్రసంగాలు, చర్చా గోష్ఠులు, తదితర కార్యక్రమాలతో బాటు పొలికేక, ప్రజాతంత్ర, తరుణ, కిరీటి వంటి తెలుగు పత్రికలలో, స్లైలైన్ ఇంగ్లీషు దిన పత్రికలో సినిమా శీర్షిక నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, తిరుపతి మహిళా విశ్వ విద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యత్వం కలిగి ఉన్నారు. నిజాన్ని నిర్భయంగా చెప్పటం ఆయన నైజం. తెలుగు దినపత్రికల్లో వస్తున్న భాషా దోషాలను, సంపాదకీయాల్లో దొర్లే గుణదోషాలను ఎత్తి చూపే ఒక శీర్షికను దిద్దుబాటు పేరుతో ఎంవిఆర్ శాస్త్రి సంపాదకత్వంలో నిర్వహించగా, ఆయన నాలుకకు పదును ఎక్కువ కాగా, తమ కలానికీ ఉన్న పదును ఎలాంటిదో చూపారు. 2022 నవంబర్ 3న వరదాచారి ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. దివంగత పాత్రికేయ దిగ్గజం వరదాచారికి హర్ష, శ్రీవాత్సవ ఇద్దరు కుమారులు, శుభ, సౌమ్య ఇద్దరు కుమార్తెలు. ధర్మపురి క్షేత్ర వైష్ణవ కుటుంబీకులు సరోజనను వివాహం చేసుకున్న వరదాచారి, తన కుమారునికి మళ్ళీ అదే కుటుంబ సంబంధం అమ్మాయిని కోడలుగా చేసుకోవడం ద్వారా క్షేత్రంతో విడదీయని సంబంధ బాంధవ్యాలు ఏర్పడ్డాయి. అలా సీనియర్ జర్నలిస్ట్ రామచంద్ర మూర్తి ద్వారా వరదాచారిని కలుసుకునే భాగ్యం పురాకృత సుకృతంగా నేను భావిస్తాను.

# మతోన్మాద ఫాసిస్టు కార్పొరేట్ శక్తుల ప్రమాదం నుండి దేశాన్ని కాపాడేది

**ఒక కమ్యూనిస్టులు మాత్రమే**



**బెల్లంపల్లి,నవంబర్ 03(సూర్యరేఖ)** హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న జాతీయ సెమినార్ ను విజయవంతం చేయాలని ఎంసిపిఐయు నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం బెల్లంపల్లి కాంట చౌరస్తాలో సెమినారు గోడ ప్రతులను జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా లేకపోవడం వలన దేశ ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్య,ఉద్యోగ,ఉపాధి రంగాల్లో పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తుందని తెలిపారు.అదేవిధంగా బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని,హక్కులను కాల రాస్తుందని,44 కట్టాలను నాలుగుగా క్రోడీకరించిందని ఆరోపించారు. మణిపూర్ లాంటి రాష్ట్రంలో ఈనాటికి విధ్వంసం జరుగుతున్న ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని మార్చకుండా శాంతి పద్ధతులను భంగం కలిగిస్తుందని,భద్రత కల్పించడంలో విఫలమయ్యారని మండిపడ్డారు.మతాల,కులాల మధ్య చిచ్చు పెడుతూ హత్యలకు ప్రేరేపిస్తుందని, విద్య,వైద్యం తదితర రంగాలకు సంబంధించి కార్పొరేట్ వ్యక్తులకు అప్ప గిస్తుందని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు. నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు వేగవంతం చేయండి..

**బెల్లంపల్లి టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి.మణిరామ్ సింగ్**



**బెల్లంపల్లి,నవంబర్ 03(సూర్యరేఖ)** తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలనిటిఎన్టియుసి నాయకుడు మణిరామ్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు, పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, మన పార్టీని అభిమానించే ప్రజలు, అధిక సంఖ్యలో తెలుగుదేశం సభ్యత్వ నమోదుచేసుకోవాలని సూచించారు. కింద ఇచ్చిన లింకు ద్వారా సభ్యత నమోదు చేసుకోవాలని తెలిపారు.. 91913 41000 09,32117775. ఎవరికైనా సందేహాలు ఉన్నచో తమ కార్యాలయానికి లేదా తమ నెంబర్, 953339 7509 సంప్రదించాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి ఐదు లక్షల ప్రమాద బీమా అలాగే ప్రతి కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గద్దెల నారాయణ,జీవరత్నం,బొల్లు మల్లయ్య,చింతల రమేష్,కొత్తూరు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక విలేఖరి ఆనంద్ ని పరామర్శించిన శివంపేట్ ప్రెస్ క్లబ్ సభ్యులు..



**శివంపెట్,నవంబర్ 03(సూర్యరేఖ)** సోంపేట మండల కేంద్రంలో ద్విచక్ర వాహనం పైనుంచి పడి తీవ్ర గాయాలైన ఆనంద్ సాయి నర్సింగ్ హెూమ్ లో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న శివం ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఆనంద్ కి మనోధైర్యాన్ని చెప్పారు.త్వరగా కోలుకోవాలని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆనంద్ కి భరోసాకల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్దుల్లా, ఉపాధ్యక్షుడు గోవింద్ చారి,రాజపేట నాగేష్,షబ్బీర్ తదితరులు ఉన్నారు.

## కట్టమైసమ్మ దేవాలయానికి "శ్రీ చక్రం"బహుకరించిన హరికిషన్ కల్పన కుటుంబ సభ్యులు





**రాజేంద్రనగర్,నవంబర్03** రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ టీచర్స్ కాలనీలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయానికి శ్రీ చరక్రాన్ని స్థానిక వాసులు ఓగిరాల హరికిషన్ కల్పన కుటుంబ సభ్యులు ఆదివారం బహుకరించారు.శ్రీ చక్రానికి రూ.16 వేలు ఖర్చు అయ్యిందని,అమ్మవారి దేవాలయానికి, శ్రీచక్రం బహుకరించడం, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని హరికిషన్ కుటుంబ సభ్యులు తెలిపారు.దేవాలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ చక్రానికి, క్షీరాభిషేకం, కుంకుమార్చన,హరతులు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు తాళ్లపాక సత్యనారాయణ శర్మ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా హరికిషన్ కల్పన కుటుంబ సభ్యులను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ పూజ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోరని శ్యామ్,కోరని నరేందర్, టీచర్స్ సురేష్,కోరని బాలు, పోతురాజు రామకృష్ణ, పి.నర్సింహా,ఫైటర్ శివ, కృష్ణంరాజు, సుమిత్ర,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత..

**తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా**



**శివంపేట్,నవంబర్ 03(సూర్యరేఖ)** శివంపేట్ మండల్ చిన్నగొట్టి ముక్కుల గ్రామంలో వడ్డరి శంకరమ్మ నాగేష్ వాళ్ళ కుమారుడు ప్రమాదవశాస్తు మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు,తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నరేందర్ బాలమణి,గ్రామ శాఖ నజిరుద్దీన్,మాజీ ఎంపీటీసీ దశరథ వీరస్వామి,పాపయ్య మణి గౌడ్, శివంపేట్ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, శివంపేట్ గ్రామ శాఖ ముద్దగాళ్ల లక్ష్మి నరసయ్య, బసంపల్లి రామాగౌడ్,దొడ్లే అశోక్, పైయనం యాదగిరి,కల్లూరి రాజు,పూస బలరాం,గాజుల రవి, తదితరులు పాల్గొన్నారు

## తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి**





**రాజేంద్రనగర్,నవంబర్03** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి ఆదివారం శ్రీవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా శీలం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆ ఏడుకొండల స్వామిని కోరుకున్నానని వెల్లడించారు.తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న వారిలో బిజెపి యువ నాయకుడు సూరెడ్డి సాయి కృష్ణారెడ్డి దంపతులు ఉన్నారు.

## కులగణన విజయవంతం చేయాలి..







**బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్**

**బెల్లంపల్లి,నవంబర్ 03(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న కులగణనను విజయవంతం చేయాలని ఆర్డీవో హరికృష్ణ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో సామాజిక ఆర్థిక కులగణన సర్వేపై సమావేశం ఏర్పాటు చేశారు.మున్సిపల్ వార్డుల్లో కౌన్సిలర్లు సహకారం అందించి కుల గణన పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ శ్వేత, కమిషనర్ శ్రీనివాస రావు, కౌన్సిలర్లు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ కి విరాళం అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా..



**శివంపేట్,నవంబర్03(సూర్యరేఖ)** శివంపేట్ మండలం చండి గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా రూ.15 వేలు విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో టీం మెంట్స్ శేషంక్, రాజేందర్,వినోద్,ఛత్రపతి,లక్ష్మికాంత్ టీం మెంట్స్,గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యంరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు,మాజీ ఉప సర్పంచ్ ఎల్లం, నాయకులు వెంకట్ రెడ్డి,కృష్ణ రెడ్డి,శివంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,శివంపేట గ్రామ శాఖ ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య,పెద్ద గొట్టిముక్కల, మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుముల మదన్ రెడ్డి



**శివంపేట్,నవంబర్ 03(సూర్యరేఖ)** మనోహరాబాద్ మండలం పోతారం గ్రామంలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబ సభ్యులను నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి పరామర్శించారు.వారి కుటుంబాలకు అండగా ఉంటానని వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపి భరోసా కల్పించారు.ఈ ప్రమాదంలో మృతి చెందిన పోతారం గ్రామానికి చెందినవారు మన్నె ఆంజనేయులు(50),లావణ్య(30) లావణ్య కూతుర్లు సహస్ర (9),శాన్వి (7)లకు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామ్ రెడ్డి,శివంపేట మాజీ ఎంపిటిసి జంగం వెంకటేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్,నర్సింహారెడ్డి ఘోరరోడ్డు ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి రూ10 వేలు వారి కుటుంబానికి అందజేశారు.

## చండీకమ్మ ఆలయానికి విరాళం అందజేసిన

**తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా**



**శివంపేట్,నవంబరు 03(సూర్యరేఖ)** శివంపేట్ మండలం చండి గ్రామంలోని చండీకమ్మ అమ్మవారి ఆలయ అవసరాల కోసం ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా రూ.10 వేలను చండికమ్మ శ్రేణులకి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యం రెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు,మాజీ ఉప సర్పంచ్ ఎల్లం,నాయకులు వెంకట్ రెడ్డి,కృష్ణరెడ్డి, శివంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, శివంపేట గ్రామశాఖ ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య,పెద్ద మాజీ సర్పంచ్ గొట్టిముక్కల శ్రీశైలం యాదవ్, నరసింహారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులందరిని రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలి

**ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులు కె.రవిచందర్,వనంపల్లి జైపాల్ రెడ్డి**

**రాజేంద్రనగర్,నవంబర్03** మున్సిపల్ కార్మికులందరినీ రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులు కె. రవిచంద్రన్, వనంపల్లి జైపాల్ రెడ్డిలు అన్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి మున్సిపాలిటీలో ఆదివారం మహాజన్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాలుగవ మహాసభ నిర్వహించారు.ఈ మహాసభకు మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.రవిచంద్రన్, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డిలు హాజరై ప్రసంగించారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు.ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబానికి రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలన్నారు.కార్మిక కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులందరినీ తక్షణమే పర్మినెంట్ చేయాలని,కార్మికులకు తక్షణమే పీఆర్సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లాలో వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారు.ఈఎస్ఐ డిస్పెన్సరీ తక్షణమే ఏర్పాటు చేయాలని,అధికారులు, తెలంగాణ రాష్ట్రంలోనే మున్సిపల్ కార్మికులందరికీ ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే పదవీ



విరమణ పొందిన జీ.గంగమ్మకు రాష్ట్ర నాయకులు సన్మానించారు. అనంతరం మెట్ పల్లి మున్సిపాలిటీ నూతన కమిటీని ఎన్నుకున్నారు.28 మంది కౌన్సిల్ సమితి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కమిటీ గౌరవ అధ్యక్షులు బి.మధురమ్మ,సలహాదారులు హుస్సేన్, అధ్యక్షులు బి.లక్ష్మణ్, కార్యనిర్వాక అధ్యక్షులు ఎల్. మహేష్ కుమార్, ఉపాధ్యక్షులు ఎల్.సంజీవ, డి.తిరుపతమ్మ,ప్రధాన కార్యదర్శి టి.నవీన్, సహాయ కార్యదర్శులు ఎల్.మహేష్, బి.నర్సయ్య, డి.లక్ష్మి, ఆర్గనైజర్ సెక్రెటరీలు యు.శ్రీను,జై.సాయిలు, కోశాధికారి ఎల్.శ్రీకాంత్,ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఆరుగురిని ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి అధ్యక్షత ఎల్.శ్రీకాంత్ వహించారు.ఈ కమిటీని రాష్ట్ర నాయకత్వం ఏకగ్రీవంగా ఏనుకున్న కమిటీని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన శివసాయి హెూటల్ ను ప్రారంభించిన నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి





**శివంపెట్,నవంబర్ 03(సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలో వంజరి కొండల్ నూతనంగా ఏర్పాటు చేసిన శివసాయి మెస్ ను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తాతో కలిసి ప్రారంభించారు. హెూటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిరంతరం కొత్తదనం తో ప్రజలను ఆకట్టుకునే విధంగా సూచి, రుచితోపాటు సరసమైన ధరలకు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శివంపేట్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజా రమణగౌడ్,మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చంద్ర గౌడ్,మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,మాజీ జిల్లా కో-ఆప్షన్ మన్సూర్,శివంపేట్ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,గోమారం తాజా మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి,తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, గూడూర్ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, జంగం వెంకటేష్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్,గూడూర్ యాదయ్య గౌడ్, నరసింహారెడ్డి,కల్లూరి వెంకటేష్, బసంపల్లి రామా గౌడ్,ఉప్పల సంతోష్ గుప్తా,శివంపేట గ్రామశాఖ అధ్యక్షుడు ముద్దగాళ్ల లక్ష్మీనరసయ్య, శివం పేట మాజీ వార్డ్ సభ్యులు,పిఎంజి యువజన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో గులాబీ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి





**సమిష్టిగా పార్టీ కేడర్ పని చేయాలి..**

**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్‌రెడ్డిలు**

**రాజేంద్రనగర్,నవంబర్ 03** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో గులాబీ పార్టీకి తిరిగి పూర్వ వైభవం తీసుకువచ్చేలా ప్రతినాయకుడు,కార్యకర్త పని చేయాలని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్‌రెడ్డి పిలుపునిచ్చారు.దీపావళి ఉత్సవాలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నివాసానికి తరలివెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని, కార్యకర్తలు ధైర్యంగా ప్రజల పక్షాన అభివృద్ధి కోసం పోరాడాలని సూచించారు. బీఆర్ఎస్ శ్రేణులకు బీఆర్ఎస్ పార్టీ తరపున తాము ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు. అభివృద్ధి కోసం ప్రజల మధ్య ఉండి ప్రజల తరపున అధికారులతో మాట్లాడి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.బీఆర్ఎస్ కార్యకర్తలు ఎలాంటి విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయకుండా పేద ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని, ప్రతి ఇంటికి కాంగ్రెస్ చేసిన మోసాలను వివరించాలని కార్యకర్తలు పిలుపునిచ్చింది. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరుగుతోందని ఆమె గుర్తు చేసింది.దీపావళి



శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్.వెంకటేష్ కురుమ,అక్కెం రఘు యాదవ్,నోముల రాము యాదవ్,సోమ శ్రీనివాస్ గుప్త,రాజేష్ యాదవ్,అరుణ్ ముదిరాజ్,కొంపల్లి జగదీష్,సోమ సందీప్ గుప్త,రవి ముదిరాజ్,కార్తీక్ ముదిరాజ్, ఈశ్వర్, వెంకటేష్, భాస్కర్,మహేష్,ఋషి,కోట్ల ఉమా, సరస్వతి,కోట్ల కల్పన, కురువ పెంటమ్మ, చంద్రకళ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ లో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం..



**సిద్దిపేట,నవంబర్ 03(సూర్యరేఖ)** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం చిట్యాల గ్రామానికి చెందిన చేర్యాల సౌందర్యకు శనివారం అర్ధరాత్రి పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108 సంప్రదించగా కొండపాక 108 సిబ్బంది ఉంటావుటిన ఘటన స్థలానికి చేరుకుని అంబులెన్స్ లో సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి బయలుదేరారు.మధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ రోడ్డు పక్కన అపి హైద్రాబాద్ లోని ఎమర్జెన్సీ గ్రీన్ హెల్త్ శ్రావసి హెడ్ ఆఫీస్ ఎమర్జెన్సీ డాక్టర్ సలహాలు సూచనలు పాటిస్తూ ప్రసవం చేయడం జరిగింది.ఈకాన్పులో తల్లి పండటి మగ బిడ్డకు జన్మనిచ్చిందని,తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని మెడికల్ టెక్నిషియన్ గణేష్ పైలట్ రమేష్ తెలిపారు. అంబులెన్స్ లో ఇది 4వ ప్రసవం అని తెలిపారు.హాస్పిటల్ సిబ్బంది బంధువులు గణేష్ రమేష్ లకు అభినందనలు తెలిపారు.

## ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు..



**సిద్దిపేట,నవంబర్ 03(సూర్యరేఖ)** కుకునూరుపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2012 -13 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు.11 సంవత్సరాల తర్వాత తమ మిత్రులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.నాడు పాఠశాలలో గడిచిన మధురస్మృతులను,జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని సంతోషంగా గడిపారు.ఇక్కడే చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి అత్యున్నత స్థానాలలో స్థిరపడ్డారు.నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను సాధారంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నాగరాజు,చారి,చంద్రబానూ,కనక లక్ష్మి,మల్లేశం,వీరేశం ఉపాధ్యాయులు మాట్లాడుతూ... గత 11 సంవత్సరాల తర్వాత తమను పిలిచి,నాటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం,ప్రతి విద్యార్థి ఉన్నంత స్థానంలో ఉండడంలో చాలా సంతోషంగా ఉందన్నారు. పట్టుదలతో క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యాబోధన తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.పూర్వ విద్యార్థులు అందరూ కలిసి తమ వంతుగా గురువులను గౌరవిస్తూ శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బాబు,మధు, ప్రశాంత,రాజు,శ్రీకాంత్, ఈశ్వర్, రమేష్, కరుణాకర్, రాజు, ప్రమీల,శ్యామల, జ్యోతి, మహేశ్వరి,మంగ,కృష్ణ,స్వామి,బాబు,కృష్ణ, విద్యార్థినీ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో గుర్తు తెలియని మహిళా మృతదేహం..



**సిద్దిపేట,నవంబర్ 03(సూర్యరేఖ)** గుర్తుతెలియని మహిళ చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట పరిధిలోని నర్సాపూర్ చోటు చేసుకుంది.టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం...గుర్తుతెలియని మహిళ చెరువులో ఆత్మహత్య చేసుకుంది.వయస్సు 35 నుండి 40 సం,ఆమె ఆనవాళ్లు గుర్తుపట్టడానికి నలుపు రంగులో జాకెట్ వంకాయ కలర్ చీర పసుపు కలర్ పూలతో కలదు.ఈ మహిళ మృతదేహాన్ని ఎవరైనా గుర్తుపడితే వెంటనే సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ 8712667314 మొబైల్ నెంబర్ కు సమాచారం అందించాలని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం: ఏడీఈ సత్యనారాయణ



**రాజేంద్రనగర్,నవంబర్ 03** ప్రజల నుంచి స్వీకరించిన విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడిఈ సత్యనారాయణ తెలిపారు.ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సబ్ డివిజన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఉప్పరపల్లిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం వస్తుందని,విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ బుద్వేల్ లో సామర్థ్యం పెంచాలని,ఎంఎం పహాడీ ప్రాంతంలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు బుద్వేల్ ప్రాంతానికి చెందిన పెంద్యాల శ్రీధర్ వినతి పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్లు దుర్గాప్రసాద్,మల్లేష్ రాజ్, అమర్ సింగ్,సబ్ ఇంజనీర్ రమేష్ లు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందేలా చూస్తా ప్రోత్సహిస్తాం





**ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో సీఎంను కలిసిన క్రీడాకారులు..**
**క్రీడాకారులకు భరోసానిచ్చిన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**రాజేంద్రనగర్,నవంబర్ 03** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో క్రీడా రంగంలో ప్రతిభ చూపే వారికి ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్ అన్నారు.నియోజకవర్గంలో క్రీడాకారుల అభివృద్ధికి సీఎం స్థాయిలో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపల్ గొల్లపల్లికి చెందిన వెయిట్ లిఫ్టర్ మల్లికా రాఘవేందర్,నార్సింగ్ మున్సిపల్ వట్టినాగులపల్లికి చెందిన రెజ్లర్ ప్రతాప్ సింగ్ లు సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురు క్రీడాకారులు క్రీడల్లో చూపిన ప్రతిభను ఎమ్మెల్యే సీఎంకు వివరించారు.క్రీడాకారుల ప్రోత్సాహానికి చొరవ చూపాలని సీఎంను ఎమ్మెల్యే కోరడంతో సీఎం సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ...వెయిట్ లిఫ్టర్ మల్లికా రాఘవేందర్, రెజ్లర్ ప్రతాప్ సింగ్ లు తన నియోజకవర్గంకు చెందిన వారు కావడం సంతోషంగా ఉందన్నారు.వారు రాష్ట్ర స్థాయిలో ఎన్నో విజయాలు,పతకాలు సాధించారని గుర్తు చేశారు.వారిని మరింత ప్రోత్సహించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా చొరవ చూపుతానని వివరించారు. అలాగే వారికి ఉపాధి అవకాశాలు కూడా కల్పించాలని సీఎంను కోరామన్నారు.ఈ మేరకు సీఎం సానుకూలత వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

# దండారి వేడకలకు ఆదివాసుల జిల్లాలు సిద్ధం

**అదిలాబాద్ :** ఆదివాసీ గ్రామాల్లో డప్పుల చప్పుల్లు... తుడుం మోతలు... పర్ర, వెట్టే, ఘుమ్మేళ, వాయిద్యాల నడుమ పాటలు పాడుతూ చచ్చోయ్ కోలాట నృత్యాలు.. తలపై నెమలి పించాల టోపీ.. భుజానికి జంతువుల చర్మం.. మెడలో అడవుల్లో లభించే వనమూలికల హారాలు.. చేతిలో గంగారాం సోటా.. శరీరానికి విభూది రాసుకుని గుస్సాడి వేషధారణ.. దీపావళి సందర్భంగా 8 రోజులపాటు దండారి వేడుకలు... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీలు నిర్వహించే దండారి వేడుకలపై ప్రత్యేక కథనం. ఆదివాసుల జిల్లాగా పేరిందిన ఈ ఆదిలాబాద్ జిల్లాలో అడవి బిడ్డల సంస్కృతి, సాంప్రదాయాలు అందరికన్నా భిన్నంగా ఉంటాయి. ప్రతి ఏటా దీపావళి సందర్భంగా గ్రామాల్లో దండారి ఉత్సవాలను వైభవంగా జరుపుకుంటారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దీపావళికి ముందుగా 8 రోజుల ముందు అన్ని గోండు, కొలాం గూడాల్లో దండారీ వేడుకల సందర్భంగా తమ తమ గ్రామ పటేల్ ఇంటి ఆవరణలో దండారీ వేదిలకను రంగు రంగుల విద్యుత్ కాంతుల మధ్య అందంగా అలంకరణలు చేసి ముస్తాబు చేస్తారు. అకాడి అంటే జూన్ మాసంలో వన దేవతల పూజలు చేసినప్పటి నుండి అకాడి దేవతను కొలుస్తు నాలుగు నెలల పాటు దీపావళి వరకు ఈ పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది.దీపావళికి ముందుగా అందరు మంచిర్యాల జిల్లాలోని గుడిరేవు వద్దనున్న తమ ఆది దైవమైన పద్మల్ పురి కాకోబాబాయి దేవతను దర్శించుకొని గోదావరి స్నానాలు ఆచరించి అక్కడ నుండి సాంప్రదాయ దండారీ వేడుకలను ప్రారంభిస్తారు. అక్కడ నుండి తమ గ్రామాలకు చేరుకొని గ్రామాల్లో తమ ఎత్మసార్ దేవతగా భావించే గుస్సాడి వేషధారణలు వేస్తారు. మొక్కు ఉన్న వాళ్ళు తమ తాతలకాలంగా గుస్సాడి టోపి ఉన్న ప్రతి ఇంటి నుండి ఒకరు ఈ గుస్సాడి వేషధారణ వేస్తారు. నెత్తిపై నెమలిపించాల టోపి, కాళ్ళకు నడుముకు గజ్జలు, మెడలో రుద్రాక్ష మాలలు, ఒళ్ళంతా విభూది, లెదా మసి రాసుకొని భుజానికి ఓ జంతు చర్మం, చేతిలో గంగారాం సోటా (ఓ రోలు కర్ర), అచ్చం శివుడి వలే అవతరాం ఉంటుంది.8 రోజులపాటు ఈ గుస్సాడి వేషధారణ అంటే ఒక కఠోరమైన దీక్ష లాంటిది. గుస్సాడి వేషధారణ వేసిన వారు 8 రోజులపాటు స్నానం చేయరు. అలాగే ఉంటారు. ఇక తమ గ్రామాల్లో నిర్వహించే దండారీ వేడుకల్లో ఉత్సాహంగా నృత్యాలు చేస్తారు. వారికి తోడుగా చిన్నారులు పరపోరిలుగా చచోయ్ కొలాటాలతో నృత్యాలు చేస్తారు. మహిళలు సాంప్రదాయ రెలా పాటల పాడుతూ నృత్యాలు చేస్తారు. ఈ ఉత్సవాలను ప్రారంభించే ముందు మహిళలు రెలా రెలా పాటలతో స్వాగతం పలుకుతారు. అటు పటేల్ ఇంటి వద్ద యజమాని తమ దైవం వద్ద నుండి దీపం వెలిగించి బయటకు తీసుకొని వచ్చి వారికి దండారీకి స్వాగతమని ఆహ్వానించి తమ సాంప్రదాయ ఆకాడి, ఎత్మాసార్ దేవతల సామాగ్రి గుస్సాడి వేషధారణకు సంబంధించిన వస్తువులను అందిస్తారు. అప్పుడు చిన్నారులు ఈ కొలాటాలతో పాటలు పాడుతు స్వీకరిస్తారు.అనంతరం పర్ర వెట్టే గుమ్మెల అనే సాంప్రదాయ వాయిద్యాలను పెద్దలు సమకూర్చి వాయిస్తారు. ఒక పాట అయ్యాక అందులోనుండి గుస్సాడి వేషధారణ వేసే వారు తమ ఆ గుస్సాడి సామాగ్రి తీసుకొని ఎప్పుడు యధావిధిగా ఉండే దుస్తులను తీసి గుస్సాడి వేషధారణ వేస్తారు. చిన్నారుల్లోను పరపోరిలుగా అంటే ఆడమగ లాగా వేషాదరణ వేస్తారు. ఈ వేషధారణ ఎందుకంటే తమ పూర్వికుల నుండి వస్తున్న సాంప్రదాయం ప్రకారం సృష్టి తయారైందని, పద్మల్ పురి కాకోబాయి దేవత అనుగ్రహం వల్ల, ఎత్మసార్ దేవతను మొదలుకొని లోకం పుట్టినట్లు భావిస్తు వేషధారణ వేస్తారు. దీపావళి పండుగ



అంటె దేశవ్యాప్తంగా అందరు ఎవరిళ్ళలో వారు లక్ష్మి పూజలు చేసుకొని సంబరాలు జరుపుకుంటుంటే ఆదివాసీలు మాత్రం తమ గ్రామమంతా కలిసి ఒకేచోటా ఉత్సాహంగా దండారీ వేడుకలను జరుకుంటారు ఇది వారి ప్రత్యేకతా.. దండారీ వేడుకల్లో మొదటగా భోగి అనే కార్యక్రమం నిర్వహిస్తారు. అప్పటి నుండి మిగతా అన్ని కార్యక్రమాలు ప్రారంభిస్తారు. దండారీ ప్రాంగణంలో అడుగుపెట్టి పర్ర, వెట్టే, గుమ్మెల అనే వాయిద్యాలు వాయిస్తు పాటలు పాడుతూ నృత్యాలు చేస్తారు. ఆదివాసీల్లో సోలడెమ్సా అట్రవాజ అనే రకాల వాయిద్యాలు ఉన్నాయి. ఇందులో ఏ సమయంలో ఏ వాయిద్యం వాయిస్తే ఆ రకంగా ఆదివాసీలు నడుస్తారు. దండారీ వాయిద్యం అందరికన్న భిన్నంగా ఉంటుంది. ఒకేసారి అన్ని డప్పులతో ఒక తుడుం మాత్రమే వాయిస్తు 15 నిమిషాల పాటు వాయిస్తారు. ఇది దండారీ ప్రారంభంలొ మరియు ముగింపు సమయంలో ప్రతిరోజు వాయిస్తారు. అనంతరం మిగతా వాయిద్య క్రమాలు వేరు వేరు రకాలుగా డప్పు వాయిద్యాలు వాయిస్తు దండారీ ప్రాంగణంలో అందరు నృత్యాలు చేస్తు సంబరంగా ఈ వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. పర్ర వెట్టే వాయిద్యాలతో చచ్చోయ్ అనే కొలాటమాడుతు సందడి చేస్తారు. ఇందులో పులి వేషధారణ, కోడల్, టప్పల్ వేషధారణలు ఉంటాయి. ఈ నృత్యాలు అందరిని ఆకట్టుకుంటాయి. గుస్సాడిలు నెమలి పించాల టోపిలు ధరించి చేసే నృత్యాలు అందరికన్న వినూత్నంగా ఉంటాయి.గుస్సాడిలను తాదో, లేదా గురు అని కూడా పిలుస్తారు. ఎత్మాసార్ దేవతను ఆదివాసీలు తమ పవిత్ర దైవంగా కొలుస్తారు. కోరిన కోరికలు, మొక్కులు చెల్లిస్తే ఖచ్చితంగా నెరవేరుతాయన్న గట్టి నమ్మకం ఆదివాసీల్లో ఉంది. ఎవరికైనా సంతానం కలగకుంటే ఎత్మాసార్ దేవతకు మొక్కితే ఖచ్చితంగా సంతాన భాగ్యం లభిస్తుందని, తమ పాడి పంటలు బాగుండాలి, కుటుంబం అందరు సుఖ సంతోషాల తో ఉండాలని, ఏటా దండారి ఉత్సవాలను పురస్కరించుకుని ఎత్మసార్ దేవతకు మొక్కులు చెల్లిస్తారని ఆదివాసీలు చెబుతున్నారు.దండారీ అనేది ఆదివాసీలకు చాలా పెద్ద పండుగా ఇది వారి పూర్వకాలం నుండి వస్తున్న ఆచారమని, నేటికి ఆదివాసీలు దీపావళి సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. తమ గ్రామాల్లో దండారీ భోగి పూజలు అయిన వెంటనే ఒక గ్రామం వారు మరో గ్రామానికి అతిథిగా వెళతారు. ఇలా అతిథిగా వెళ్ళడం ఆనవాయితీగా వస్తోంది. అతిథులకు సాదర ఆహ్వానంతో పాటు ఒక రోజు ఇరువురు కలిసి ఆడిపాడి నృత్యాలు చేసి సందడి చేస్తారు. అనంతరం ఒకరికొకరు కలుసుకొని బందుత్వం పెంచుకుం టారు. ఇందులో పెళ్ళిళ్ళ కోసం బందుత్వాలు కూడా జతకడతాయి. నచ్చితే పెళ్ళి మాత్రం వేసవి సమయంలో జరుపుతారు. ఇలా ఒక ఊరు నుండి మరోక ఊరికి వచ్చిన అతిథులు వచ్చే యెడాది వారి వద్దకు అతిథులుగా వస్తుంటారు. ఇలా బందుత్వాలను బలపరిచే ఒక రకమైన వినూత్న ఆచారం ఆదివాసీల్లో ఉందనీ సమాక గ్రామానికీ చెందిన యశ్వంత్ రావ్ మహారాజ్ అన్నారు. తమ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ పవిత్రలకు అంచె దిశగా నేటికీ ఈ వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఉట్నూర్ మండలంలోని సాలెగూడా గ్రామంలో కోలాం ఆదివాసులు భిన్నమైన శైలిలో దండారి వేడుకలు జరుపుకున్నారు అందరూ చేతిలో కర్రలతో డప్పులు వాయిస్తుంటే... కోలాం ఆదివాసులు తమ సాంప్రదాయ రీతిలో సోలాడేంస, అట్రా వాజలో భాగంగా చేతులతో వాయిద్యాలు వహిస్తే... పిల్లల గ్రోవి ఊదుతూ పాటలు పాడుతూ సాంప్రదాయ వేడుకలో చిన్నారులు నృత్యాలు చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు దండారి వేడుకల్లో పాల్గొని ఎత్మాసార్ దేవతలకు పూజలు నిర్వహించారు. అనంతరం వారితో కలిసి నృత్యాలు చేశారు. అలాగే ఉట్నూర్ మండలంలోని మత్తడిగూడా గ్రామంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు వారి గ్రామస్తులు దండారిగా వెళ్లి వేడుకలను జరుపుకున్నారు. సాంప్రదాయ వేషధారణలో దోతీ కట్టుకొని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, కుటుంబ సభ్యులతో గ్రామస్తులతో కలిసి దండారి వేడుకల్లో పాల్గొన్నారు. గుస్సాడీ తాదో పర పోరీలతో కలిసి కోలాటం ఆడుతూ చచ్చోయ్ నృత్యాలు చేస్తు అందరినీ ఆకట్టుకున్నారు. సాంప్రదాయ వేడుకలను ఘనంగా జరుపుకోవడం ఆనావాయితీగా వస్తోందని తమ సంస్కృతి ఆచారాలను కాపాడుతూ నేటికీ ఆదివాసి గ్రామాల్లో దండారి వేడుకలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం దండారి వేడుకలకు 10,000 ఇవ్వగా తమ ప్రభుత్వం హయాంలో ఒక్కో దండారికి రూ.15000 ఇవ్వడం జరిగిందన్నారు. ఇంద్రవెల్లి మండలంలోని సమాకా గ్రామంలో రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, పార్లమెంటరీ ఇంచార్జి ఆత్రం సుగుణక్క దండారీ వేడుకల్లో పాల్గొని నృత్యాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. మహిళలతో కలిసి ఆత్రం సుగుణక్క రేలారేలా పాటల మధ్య సాంప్రదాయ నృత్యాలు చేశారు. ముందుగా గ్రామస్తులు వారికి డప్పు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. సాంప్రదాయ రీతిలో ఒకరినొకరు కలుసుకొని అలింగనం చేసుకున్నారు. ఈ సంధర్భంగా తమ ఆరాధ్య దైవమైన ఏత్మాసార్ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేదిశగా ఆదివాసులంతా ముందుకు నడవాలని, భావితరాలకు అందించే దిశగా ప్రతి ఒక్కరూ ఈ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆదివాసుల అభివృద్ధి కోసం పాటుపడతామన్నారు. ఆదివాసిల చరిత్రపై కొడప జైవంత్ రావ్ అనే కోలాం ఆదివాసి రీసెర్చ్ ప్రారంభించారు. సందర్భంగా తనకు తెలిసిన పూర్వకాలపు చరిత్రను తనదైన శైలిలో వివరించారు. పూర్వకాలంలో తమ ఆది దైవం అనుగ్రహం వల్ల ఎత్మాసార్ ను పంపడం జరిగిందని, దానివల్లనే దీపావళి సందర్భంగా చారిత్రాత్మకమైనటువంటి దండారి వేడుకలను “సోలా డెంసా అట్రా వాజ” వాయిద్యాల రీతిలోనూ ఒక్కో సగ,గా మొత్తం నాలుగు సగ,లు ఈ ప్రాంతంలో ఉన్నాయని, గొండు, కోలాం అనేది వేరు కాదని, ఇద్దరు ఒకటే అని, గొండులు రాజులుగా.. కోలాములు పూజారులుగా ఉండేవారని నేటికీ అలాగే ఆ క్రమంలోనే ఇలా నడుస్తూ ఈ వేడుకలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఒక్కో సగవారికి ఒక రకమైన వాయిద్యాలు.. ఇలా విభిన్నమైన శైలిలో వాయిస్తూ దండారి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఇలా ఆదివాసులు తమ ఆచార సాంప్రదాయాలను భావితరాలకు అందించే దిశగా పూర్వకాలం నుండి వస్తున్న ఆచార వ్యవహారాలను నేటికీ పాటిస్తూ తమ సంస్కృతికి జీవం పోస్తున్నారు.

## దీపావళికి పేలని పొలిటికల్ బాంబులు

**హైదరాబాద్ :** తెలంగాణలో దీపావళికి ముందే పొలిటికల్ బాంబులు పేలతాయి. తొమ్మిది నుంచి పది మంది కీలక నేతలు అరెస్టులు ఉంటాయి. వారు చేసిన తప్పులకు సంబంధించిన పక్కా ఆధారాలు సేకరించాం అని సియోల్‌లో రెవెన్యూ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగ ముగిసింది... కానీ బాంబులు పేలలేదు. పొలిటికల్ బాంబులు పేలతాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వారం క్రితం సంచలన వ్యాఖ్యలు చేశారు. దీపావళి టాపాసుకన్నా ముందే.. ఈ బాబులు పేలతాయని పేర్కొన్నారు. సియోల్ పర్యటన ముగిసిన తర్వాత ఇండియా బయల్దేరే ముందు ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. పర్యటన ముగిసింది. మంత్రుల బృందం ఇండియాకు వచ్చింది. దీపావళి పండుగ కూడా ముగిసింది. కానీ, తెలంగాణ అంతా గురు, శుక్రవారాల్లో దీపావళి బాంబులే బాగా పేలాయి. జన్వాడ ఫామ్‌హౌస్ విషయంలో ఓ పొలిటికల్ బాంబు పేలినట్లు అనిపించినా.. అది కూడా తుస్సుమంది. దీంతో ఇప్పుడు రేవంత్ సర్కార్‌పై, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. మంత్రి పొంగులేటి తెలంగాణ ప్రజలను ఫూల్స్ చేశారని అంటున్నారు. ఇక పొలిటికల్ బాంబులు ఎలా పేల్చాలో గులాబీ బాస్ కేసీఆర్ దగ్గర సీఎం రేవంత్‌రెడ్డి ట్రైనింగ్ తీసుకోవాలని సూచిస్తున్నారుమాటల మాంత్రికుడు కేసీఆర్. ఇది ఎవరూ కాదనలేని నిజం. అంతటి మాటల మాంత్రికుడికే గత ఎన్నికల్లో చెక్ పెట్టిన ధీరుడు రేవంత్‌రెడ్డి. బీఆర్ఎస్‌ను చిత్తుచేసి గత నవంబర్‌లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. అంతేకాదు.. పార్టీని గెలిపించిన యోధుడిగా సీఎం పీటం దక్కించుకున్నారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం అంత ఈజీ కాదు. కానీ అది రేవంత్‌రెడ్డికే సాధ్యమైంది. ఇక ఈ విజయం కేసీఆర్‌ను బాగా కుంగదీసింది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఎదుట తల ఎత్తుకుని నిలబడలేని పరిస్థితి. అందుకే అసెంబ్లీకి కూడా రాలేకపోతున్నారు. అయితే ఇంతటి ధీరుడు అయిన రేవంత్‌రెడ్డి మాత్రం పాలనలో ప్రత్యర్థులను కట్టడి చేయలేకపోతున్నారు. కేసీఆర్‌ను మరిపించేలా పాలన చేయలేకపోతున్నారు. మరో నెల రోజుల్లో సీఎం పదవికి ఏడాది పూర్తి కావొస్తుంది. కానీ రేవంత్ తన మార్కు పాలన చూపించారా.. రాజకీయ పరిణతి ప్రదర్శించారా? కేసీఆర్‌లా చాజకీయ చతురత ప్రదర్శించారా.. అనే ప్రశ్నలకు రేవంత్‌కు కేవలం పాస్ మార్కులు మాత్రమే వస్తున్నాయి. హామీల అమలు పక్కన పెడితే.. రాజకీయ ప్రతిభ, చతురత అన్నది నాయకుడుకి చాలా అవసరం. ఇది రేవంత్‌రెడ్డిలో లోపించిందనే చెప్పాలితెలంగాణ ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ 67 సీట్లతో అధికారంలోకి వచ్చింది.

## శంకర్ పల్లి మరకత శివాలయాన్ని అతి త్వరలో దర్శించుకుంటాను..

**ఎర్రగడ్డ ఈఎస్ఐ హాస్పిటల్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ సూర్యప్రకాష్ రావు**
**ఆల్ ఇండియా మరకత శివలింగ ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు ఆలయానికి చేస్తున్నట్టు సేవలు అమోఘం..**



**శంకర్ పల్లి,నవంబర్03(సూర్యరేఖ)**శంకర్ పల్లి మండలంలోని చెందిప్ప గ్రామంలో గల మహిమగల మరకత శివలింగాన్ని దయాకర్ రాజు ఆశీస్సులతో త్వరలోనే దర్శించుకుంటానని ఈఎస్ఐ హాస్పిటల్ సీనియర్ ప్రొఫెసర్ సూర్య ప్రకాష్ రావు తెలిపారు. చాణిక్యకాలం నాటి ఈ మరకత శివాలయంలో గల,శివలింగాన్ని దర్శించుకోవాలని చాలా ఆతృతంగా ఉందన్నారు.దయాకర్ రాజు స్వామి ఆశీస్సులతో మరకత శివలింగాన్ని దర్శించుకుంటే నా జన్మ ధన్యమైనట్టు ఉంటుందని ప్రొఫెసర్ సూర్యప్రకాశ్ తెలిపారు.ఈ ఆలయ పరిసర ప్రాంతాలు మనస్సుకు ఎంతో ఆహ్లాదకరముతో పాటు మనసుకు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని, దర్శించుకున్న శ్రేయోభిలాషులు తెలిపారని ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇంత మహిమగల మరకత శివాలయ చరిత్రను ప్రతి ఒక్క విఐపిలకు తెలియజేస్తున్నటువంటి దయాకర్ స్వామికి ఆ శివుని ఆశీస్సులు మాతోపాటు ఆయనకు కూడా పుష్కలంగా ఉండాలని ఆయన తెలిపారు.

## రాయికోడ్ మండలంలోని అధికారులు సమయం పాలన పాటించాలి...

**బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు పి.మోహన్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్**




**అందోల్,నవంబర్03(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని అధికారులు సమయం పాలన పాటించకుండా కార్యాలయాలకు వస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు పి.మోహన్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. అధికారులు పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిమాణాలు ఎదుర్కొంటారని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సమయపాలన పాటించని అధికారులపై ప్రజలు నిలదీయాలని తెలిపారు.ఏ శాఖపరమైన అధికారులైనా సరే వారి వారి గ్రామాలలో వారి కార్యాలయంలో సమయానికి రావాలని,రాణి పక్షంలో ఎమ్మార్పీఎస్ తనిఖీలు చేసి నిలదీస్తామని తెలిపారు. చదువుకునే విద్యార్థులకు ఇబ్బందిగా మారుతుందని ఇలాంటి వారిపై ఒక స్పెషల్ కమిటీని ఏర్పాటు చేసి జిల్లా పాలనాధికారి ఎవరైతే సమయపాలన పాటించకుండా ఉద్యోగం చేస్తారో వాళ్లను విధుల నుంచి తొలగించే వరకు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అధికారులను వెంటనే విధుల నుండి తొలగించి శాఖపరమైన చర్యలు తీసుకొని పై అధికారులకు సూచించారు. రైతులు,విద్య,వైద్యం ప్రతి ఒక్క శాఖకు సంబంధించిన అధికారులు మొత్తం సమయపాలన పాటించాలని,లేనియెడల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని యువజన సంఘాల నాయకులు డిమాండు చేసారు.ఒకవేళ సమయపాలన పాటించని అధికారులు ఎవరైనా ఉంటే వారిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు,జంగి శ్రీకాంత్, బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు పి. మోహన్, అనిల్. ప్రధానకార్యదర్శి రాయికోడ్ రాజు,యూసుపూర్ మొగులయ్య,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీలు ఏర్పాటు చేస్తాం..

**మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శ్రీకాంత్**



**అందోల్,నవంబర్03(సూర్యరేఖ)** త్వరలోనే గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీలు ఏర్పాటు చేస్తామని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శ్రీకాంత్ తెలిపారు.ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశ సమావేశంలో రాయికోడ్ మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ... రాయికోడు మండలంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అలాగే వచ్చే ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ సత్తా ఏంటో చూపెట్టాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు త్వరలోనే గ్రామ గ్రామాన కమిటీలను నియమించి దళితులపై జరుగుతున్న దాడులపై పోరాటం చేస్తామన్నారు.గ్రామాల్లో ఎదుర్కొంటున్న దళితుల సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగేలాచేస్తానని తెలిపారు.ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు సైనికుల గ్రామాల్లోకి వెళ్లి పేద ప్రజలకు అండగా నిలవాలని ఎమ్మార్పీఎస్ జంగి శ్రీకాంత్ పిలుపునిచ్చారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..

**డాక్టర్ మోహన్ నాయక్**



**రామాయంపేట,నవంబర్03 (సూర్యరేఖ)** రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో మద్ది రాములు అనే వ్యక్తి గత వారం రోజుల క్రితం మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆ బాధిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్యవేదిక మెదక్ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ సురేష్ నాయక్, రాజిరెడ్డి,భాస్కర్,గణేష్,శ్రీనివాస్ నాయక్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ చెల్లి విషయంలో ఆ స్టార్ అథ్లెట్‌కి రష్మిక సజెషన్



నేషనల్ క్రష్ రష్మిక మందన్న.. స్టార్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ మేనకోడలు శ్రావ్య వర్మ విషయంలో ఓ స్టార్ అథ్లెట్‌కి సూచనలు ఇచ్చింది. ఈ శ్రావ్య వర్మ.. హీరోయిన్ వర్ష బొల్లమ్మ, హీరో విజయ్ దేవరకొండల బెస్ట్ ఫ్రెండ్. ఆమె నాగార్జున, వైష్ణవ్ తేజ్, విక్రమ్, ధృవ్ విక్రమ్‌లతో కలిసి పనిచేశారు. ఇంతకీ శ్రావ్య వర్మ ఎం చేస్తుంది, ఆ స్టార్ అథ్లెట్ ఎవరు, రష్మిక ఎం చెప్పిందంటే..శ్రావ్య వర్మ.. ఇటు టాలీవుడ్ లోను, అటు కోలీవుడ్‌లోను బిజీబిజీగా పనిచేస్తున్న స్టార్ సెలబ్రిటీ స్టైలిస్ట్. ఈమె స్వయానా స్టార్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ మేనకోడలు. కాగా శ్రావ్యకి కొన్నిరోజుల క్రితం బ్యాడ్మింటన్ స్టార్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్ తో ఎంగేజ్మెంట్ జరిగింది. త్వరలోనే పెళ్లిపీటలు ఎక్కబోతున్నారు. ఈ క్రమంలోనే తన ఫ్రెండ్ అయినా రష్మిక మందన్న, వర్ష బొల్లమలను కలిసి ఒక బ్యాచిలర్ పార్టీ ఇచ్చింది. ఇక ఆ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. "నా గర్ల్ గ్యాంగ్‌తో సింగిల్‌గా ఇదే నా లాస్ట్ వీకెండ్" అంటూ పోస్ట్ చేసింది. ఇక దీనికి రిప్లైగా రష్మిక.. శ్రీకాంత్‌ని ట్యాగ్ చేస్తూ "శ్రావ్య వర్మ మేడమ్ పెళ్లి చేసుకోనున్నారు. శ్రీకాంత్ కిదాంబి.. ఇకపై తను నీది. ఆమెను చాలా జాగ్రత్తగా చూసుకో." అంటూ రాశారు. దీనికి శ్రీకాంత్ రీప్లే ఇస్తూ.." క్వీన్‌లా చూసుకుంటా" అని అన్నారు.

శ్రావ్య వర్మకి హీరో విజయ్ దేవరకొండ చాలా క్లోజ్. విజయ్ ఆమెకి సోదర సమానుడని చాలా సార్లు చెప్పింది. ఇక ఆమె చిలసౌ, మ్యాస్ట్రో సినిమాలకి కాస్ట్యూమ్ డిజైనర్‌గా పని చేశారు. కీర్తి సురేష్ నటించిన 'గుడ్ లఖ్ సఖి' సినిమాకి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. ప్రస్తుతం ఆమె రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్న 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాకి పని చేస్తున్నారు.




# దీపావళి బ్లాక్ బస్టర్ 'క'

## మూడు రోజుల్లో రూ.19 కోట్లు

చిన్న సినిమాగా వచ్చి బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది క చిత్రం. టాలీవుడ్ యువ నటుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు సుజీత్, సందీప్ ఇద్దరు దర్శకులు సంయుక్తంగా దర్శకత్వం వహించగా.. కిరణ్ అబ్బవరం సోంత బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమాను చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ బడ్జెట్‌తో నిర్మించారు. నయన్ సారిక కథానాయికగా నటించింది. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. తొలిరోజే రూ.6 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం మూడు రోజుల్లో రూ.19 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం తెలిపింది. కిరణ్ అబ్బవరంకు కూడా చాలా రోజుల తర్వాత హిట్ పడడంతో మూవీని చూడడానికి ప్రేక్షకులు థియేటర్లకు క్యూ కడుతున్నారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అభినయ వాసుదేవ్ (కిరణ్ అబ్బవరం) అనాథ. ఎప్పటికైనా తన తల్లిదండ్రులు తిరిగొస్తారన్న ఆశతో జీవిస్తుంటాడు. ఇతరుల ఉత్తరాలు చదువుతూ.. వాటిని తన సొంత వాళ్లే రాసినట్లు ఊహించుకుంటూ.. ఆ రాతల్లో తాను పోగొట్టుకున్న బంధాల్ని చూసుకుంటాడు. ఈ ఆనందం రోజూ ఉండాలని, తనో పోస్ట్‌మ్యాన్ కావాలని నిశ్చయించుకుంటాడు. ఆ అలవాటులో భాగంగా శరణాలయం వార్డెన్ ఉత్తరం చదువుతూ వార్డెన్‌కి దొరికిపోతాడు. అతను వాసుదేవ్‌ని కొట్టి, మందలించి వదిలిపెట్టేస్తాడు. ఓ రోజు వార్డెన్ దగ్గరున్న డబ్బును దొంగిలించి, శరణాలయం నుంచి పారిపోతాడు వాసుదేవ్. తన కూతురు ఆపరేషన్‌కోసం వార్డెన్ దాచుకున్న డబ్బు అది. ఆ డబ్బు పోవడంతో వార్డెన్ షాక్‌కి గురవుతాడు. ఆపరేషన్ జరగకపోవడంతో అతని కూతురు చనిపోతుంది. ఇవేమీ పారిపోయిన వాసుదేవ్‌కి తెలీదు. తాను ఆ డబ్బుతో వేరే ఊరు చేరుకొని తన ఆశయసాధన కోసం టెన్త్ వరకూ చదువుపూర్తి చేస్తాడు. కృష్ణగిరి అనే ఊళ్లో అసిస్టెంట్ పోస్ట్‌మ్యాన్ ఉద్యోగం ఖాళీగా ఉందని తెలిసి, ఆ ఊరు చేరుకుంటాడు. ఇక అక్కడ ఎదురైన పరిణామాలేంటి? అసలు వాసుదేవ్ ఆ జైల్లో ఎందుకు పడ్డాడు? అతడ్ని ఇంటరాగేట్ చేస్తున్న వాళ్లు ఎవరు? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ.



# క్రేజీ కాంబినేషన్

## ప్రభాస్‌తో లోకేష్ కనగరాజ్‌మూవీ.?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ఫుల్ బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది సలార్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ నటుడు ఆ తర్వాత కల్కి అంటూ వచ్చి మరో బ్లాక్ బస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న సినిమాలు చూసుకుంటే.. సలార్ 2తో పాటు కల్కి 2, రాజా సాబ్, స్పిరిట్, ఫౌజీ చిత్రాలు లైనప్‌లో ఉన్నాయి. అయితే ఇవే కాకుండా తాజాగా హనుమాన్ దర్శకుడు ప్రశాంత్ వర్మతో కలిసి పీవీసీయూలో కూడా చేయబోతున్నట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ప్రభాస్ మరో క్రేజీ దర్శకుడికి ఒకే చెప్పినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇంతకీ ఆ దర్శకుడు ఎవరో కాదు. ఖైదీ, విక్రమ్, మాస్టర్, లియో లాంటి బ్లాక్ బస్టర్‌లు అందుకున్న లోకేష్ కనగరాజ్.అవును.. ప్రభాస్ తన నెక్ట్స్ ప్రాజెక్ట్ లోకేష్ కనగరాజ్‌తో చేయబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా రాబోతున్న ఈ సినిమాను టాలీవుడ్ టాప్ ప్రోడక్షన్ బ్యానర్ తెరకెక్కించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. లోకేష్ కనగరాజ్ రజనీకాంత్‌తో కలిసి ప్రస్తుతం కూలీ అనే సినిమా షూటింగ్‌లో బిజీ ఉన్నాడు. ఈ సినిమా అనంతరం ఖైదీ 2 తెరకెక్కించనున్నాడు.

# దిల్ రాజుని కంటతడి పెట్టించిన సినిమా



తండ్రి కొడుకుల మధ్య ఎమోషనల్ డ్రామాగా మంచి సందేశంతో తెరకెక్కిన చిత్రం 'రామం రాఘవం' నటుడు, కమెడియన్ ధనరాజ్ ఈ సినిమాతో వెండితెరకు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సముద్రఖని తండ్రిగా, ధనరాజ్ కొడుకుగా ఈ చిత్రంలో నటించారు. ఈ చిత్రంలో ప్రధాన పాత్రధారులు వీళ్ళిద్దరే కావడం విశేషం. అక్టోబర్ 2న ఈ సినిమా చర్లపల్లి సెంట్రల్ జైలులో ప్రీమియర్ నిర్వహించిన విషయం తెలిసిందే. దాదాపు 2500 మంది ఖైదీలు ఈ సినిమాను చూసి భావోద్వేగానికి గురైనట్లుగా చిత్ర బృందం పేర్కొంది. ఇప్పుడీ సినిమాను ప్రత్యేకంగా చూసిన దిల్ రాజు కూడా భావోద్వేగానికి లోనైనట్లుగా తెలుస్తోంది. దీంతో ఈ సినిమా చూడాలన్న ఆసక్తి ప్రేక్షకులలో మొదలైంది. ధన్ రాజ్ డైరెక్ట్ చేసిన 'రామం రాఘవం' చిత్రాన్ని నిర్మాత దిల్ రాజు కోసం ప్రీమియర్ ప్రదర్శించారు. ఆయన ఒక్కడే కూర్చుని ఈ సినిమా మొత్తం చూశారని, రెండు మూడు చోట్ల కంటతడి పెట్టుకున్నట్లుగా తాజాగా టాలీవుడ్ సర్కిల్స్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. అంతేకాదు, ఇంత బాగా ఈ సినిమాను తెరకెక్కించిన ధన్‌రాజ్‌పై దిల్ రాజు ప్రశంసలు కురిపించినట్లుగా తెలుస్తోంది. ఇంతకు ముందు వేణుతో 'బలగం' వంటి ఎమోషనల్ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న దిల్ రాజు.. ఇప్పుడు ధన్‌రాజ్ తెరకెక్కించిన ఈ 'రామం రాఘవం' చిత్రాన్ని కూడా డిస్ట్రిబ్యూట్ చేసే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. తమిళం, తెలుగు భాషల్లో తండ్రికొడుకుల ఎమోషనల్ జర్నీగా 'రామం రాఘవం' చిత్రాన్ని తెరకెక్కించారు. స్లేట్ పెన్సిల్ స్టోరీస్ బ్యానర్‌పై ప్రభాకర్ ఆరిపాక సమర్పణలో పృథ్వీ పోలవరపు నిర్మాణంలో ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. మోక్ష, హరీష్ ఉత్తమన్, సత్య, పృధ్వీ, శ్రీనివాసరెడ్డి, చిత్రం శ్రీను, ప్రమోదిని, రాకెట్ రాఘవ, రచ్చ రవి, ఇంటూరి వాసు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి 'విమానం' దర్శకుడు శివ ప్రసాద్ యానాల కథను సమకూర్చగా.. అరుణ్ చిలువేరు సంగీతం అందిస్తున్నారు. హైదరాబాద్, అమలాపురం, రాజమండ్రి, రాజోలు, చెన్నై పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషలలో ఒకేసారి విడుదల చేయనున్నారు.

# పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' స్క్రిప్ట్‌లో మార్పులు?



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రాలలో ఒకటి 'ఉస్తాద్ భగత్ సింగ్' ఈ సినిమాకు గబ్బర్ సింగ్ ఫేమ్ హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. 2022లోనే మొదలైన ఈ చిత్రం ఆంధ్రప్రదేశ్ ఎన్నికల వలన వాయిదా పడింది. అయితే ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా అని ఫ్యాన్స్‌తో పాటు సినీ ప్రేక్షకులు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ మూవీ సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమా స్క్రిప్ట్‌కి సంబంధించి మార్పులు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించి మార్పులు చేయమని హరీశ్‌ను పవన్ కోరగా.. హరీశ్ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. కొన్ని రోజుల క్రితం హరీశ్ శంకర్ పవన్‌ను కలువగా.. ఈ మార్పులు గురించి చర్చ వచ్చినట్లు తెలుస్తుంది. అలాగే ఈ సినిమాలో డైలాగ్స్‌కు సంబంధించి కూడా వాటి వెర్షన్?ను మార్చమని పవన్ కోరారని, అందుకు తగ్గట్లు హరీశ్ స్క్రిప్ట్ రీవర్క్ చేస్తున్నారని సమాచారం. కాగా ఈ మూవీ షూటింగ్ త్వరలోనే హైదరాబాద్‌లో ప్రారంభంకాబోతున్నట్లు తెలుస్తుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,